కరీంనగర్ సూర్య
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల
బుధవారం 31 జనవరి 2024 11పేజీలు

## నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన పొన్నం ప్రభాకర్

సూర్య గంభీరావుపేట/ముస్తాబాద్



(వివరాలు 2లో)




# చెత్తకుప్పలు మాయం...?

- నెలలు గడుస్తున్న జరగని బయో మైనింగ్
- పిఎంసి అధికారులు, మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షణ లోపం
- చేతులెత్తేసిన బయో మైనింగ్ ఏజెన్సీ
- నోటీసులకు పరిమితమైన అధికారులు
- కరీంనగర్ మున్సిపాలిటీ డంప్ యార్డు పరిస్థితి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

2లో

## చదువు పట్ల విద్యార్థులకు ఆసక్తి పెంపొందించాలి

**- పది పరీక్షలకు పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలి**

**- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

సూర్య-గోదావరిఖని:

విద్యార్థులకు పాఠ్యాంశం పట్ల ఆసక్తి పెంపొందించేలా ప్రయోగాలను వివరించాలని, జీవశాస్త్ర వర్క్ షాప్‌లోని అంశాలు విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే విధంగా బోధించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు. ఈ మేరకు మంగళవారం కలెక్టర్ ఇక్కడి ఎన్టీపిసి లోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో మహేంద్ర టెక్ ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న జీవశాస్త్ర వర్క్ షాప్ ను సందర్శించారు. అనంతరం పాలకుర్తి మండలంలోని ఫర్టిలైజర్ సిటీ పాఠశాలను పరిశీలించి పదవ తరగతి విద్యార్థులకు అందుతున్న బోధన వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 5 రోజులపాటు మహేంద్ర టెక్ ఆధ్వర్యంలో జరిగే జీవశాస్త్ర వర్క్ షాప్ లో జిల్లాకు



(మిగతా 2లో)

## గురుకుల కళాశాలలో విద్యార్థిని ఆత్మహత్య

**- మృతిపై తల్లిదండ్రుల అనుమానాలు**

**- కన్నీరు పెట్టిస్తున్న సూసైడ్ లెటర్**



సూర్య కరీంనగర్ ప్రతినిధి

జిల్లా కేంద్రానికి సమీపంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ అక్షిత ఆత్మహత్య కు పాల్పడింది. చదువులో వెనుకబడటం అవమానంగా భావించి, సూసైడ్ చేసుకుంటున్నట్లు రాసిన లేఖ ఆమె వద్ద లభించింది. ఆత్మహత్య విషయం తెలుకున్న కుటుంబ సభ్యులు కళాశాల వద్దకు చేరుకుని కన్నీరుమునీరుగా విలపిస్తున్నారు. వివరాలోకి వెళ్తే...జగిత్యాల జిల్లా మల్యాల మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన అక్షిత, కొత్తపల్లి మండలం చింతకుంట గ్రామంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్ మొదటి



(మిగతా 2లో)

# చెత్త కుప్పలు మాయం....?

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

గత కొద్ది నెలలుగా కరీంనగర్ మున్సిపాలిటీ డంప్ యార్డులో చెత్త బయో మైనింగ్ జరగకున్న దానిని చూసి చూడనట్లుగా మున్సిపల్ పిఎంసి అధికారులు ,మున్సిపల్ కమిషనర్ వుంటున్నారు. చెత్తను బయో మైనింగ్ ద్వారా చెత్తను శుద్ధి చేసి దాని నుండి వెలువడే వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించే పనిని స్మార్ట్ సిటీ నిధుల కింద హర్షిత ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్, దాని జాయింట్ వెంచర్ సిరి కన్స్ట్రక్షన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, డిఎం సొల్యూషన్స్ కు స్మార్ట్ సిటీ పనుల కింద కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ వారికి అప్పగించింది. ఒప్పందం జరిగిన నాటి నుండి పనుల్లో జాప్యం జరుగుతువస్తుంది. నిర్ణీత గడువులోగా చేయాల్సిన పనులు నిర్లక్ష్యంతో వ్యవహరించడం వలన చెత్తకుప్ప రొజు రోజుకు పెరుగుతూ పోతుంది.నిర్ణీత సమయంలో చెత్తను బయోమైనింగ్ ప్రాసెస్ చేయకపోవడంతో స్థలభావం వలన కొత్త చెత్తను పోయడం వల్ల గుట్టలుగా పేరుకుపోతుంది. యూనిట్లో ఆర్డీఎఫ్ ద్వారా వెలుబడే వ్యర్థాలను ఎప్పటికప్పుడు అక్కడి నుండి తరలించాలి ఇవన్ని పనులను మున్సిపల్ లోని పిఎంసి అధికారులు ,మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షించాలి.. కాని అధికారులు చూసి చూడన ట్టుగా వ్యవహరించడం వలన సదరు కంపెనీకి ఇచ్చిన లక్ష్యం మేరకు పనులు జరగలేదు.వివిధ రకాల కారణాలను చెప్పి సదరు ఏజెన్సీ వాయి దాలు వేస్తూ వస్తున్నది.అధికారులు కూడా ఏజెన్సీ వారు చెప్పినది వినుకుంటు నామ మాత్రపు నోటీసులు జారీ చేస్తూ కాలం వెళ్ళబుచ్చుతుంది. అధికారుల పర్యవేక్షణ లోపంతో సదరు ఏజెన్సీ వారు బయో మైనింగ్ చేయాల్సిన చెత్తను డంప్ యార్డ్ నుండి బయటకు తరలించి...చేయని పనిని చేసినట్టుగా చూపెట్టి డబ్బులు పొందినారని పలువురు ఆరోపిస్తున్నారు.నెలలు గడుస్తున్న పనులు జరుగక...అధికారుల అలసత్వంతో చెత్త కుప్పలు తెప్పలుగా పెరుగుతూ పోతుంది.పని సరిగా చేయని ఏజెన్సీకి తిరిగి గడువు పొడిగించడం ఎంత వరకు సమంజసం అని ఆరోపిస్తున్నారు. ఇంత ముఖ్యమైన పనిని పాలక వర్గం గాని, కమిషనర్ గాని పట్టించుకోకుండా వుండ దానికి గల కారణం తెలియడం లేదు.

## గురుకుల కళాశాలలో విద్యార్థిని ఆత్మహత్య

**(మొదటి పేజి తరువాయి)**

సంవత్సరం చదువుతుంది. చదువులో వెనుకబడిపోవటంతో అధ్యాపకులు విద్యార్థినిని ఫ్యూచర్ లెర్నర్స్ బ్యాచ్ లోకి మార్చారు. దీంతో మనస్తాపానికి గురైన విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తుంది. కాగా విద్యార్థిని మృతిపై తల్లిదండ్రులతో పాటు విద్యార్థి సంఘాలు అనుమానాలు వ్యక్తం చెస్తున్నారు.

**- కన్నీరు పెట్టిస్తున్న సూసైడ్ లెటర్**

అమ్మా, నాన్న, బైబై... సాహితీ సారీరా నేను రాత్రి 11 గంటలకు చచ్చిపోతున్నాను అంటూ ఆ విద్యార్థిని రాసిన సూసైడ్ లెటర్ చదివిన ప్రతి ఒక్కరూ కన్నీటి పర్యతం అవుతున్నారు. ఆత్మహత్య చేసుకునే ముందు లేఖ రాసింది. 'సారీ అమ్మ నేను చనిపోతున్నాను, నాకన్న తక్కువ మార్కులు వచ్చిన వాళ్లు ఉన్నారు, కానీ నేను చనిపోతున్నాను, వద్దు నాకీ బ్రతుకు అంటూ అక్షిత ఆ లేఖలో రాసింది. సారీ అమ్మా, నాన్న, సాహితి సారీరా నిన్ను వదిలి వెల్లిపోతున్నాను అంటూ రాసిన తీరు చదవి ప్రతి ఒక్కరు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. 11 గంటలకు చనిపోతా సారీ మామ్, డాడి బై అంటూ రాసిన అక్షిత తనువు చాలించింది. చదువు విషయంలో వెనకబడి ఉన్నానన్న మనో వేధన ఆమెను వెంటాడినట్టుగా పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. అయితే అన్ని కోణాల్లో కూడా దర్యాప్తు చేసిన తరువాత వాస్తవాలు వివరిస్తామని చెప్పారు. అక్షిత ఆత్మహత్యపై కుటుంబ సభ్యులు గురుకుల పాఠశాల యంత్రాంగంపై పలు ఆరోపణలు చేస్తున్నారు. సంరక్షణ సరిగా లేకపోవడం వల్లే ఆమె చనిపోయిందని, సంక్రాంతి సెలవుల్లో ఇంటికి వచ్చినప్పుడు కూడా తనకు పాఠశాలలో ఇబ్బందిగా ఉందని తన తల్లి చెప్పిందని అక్షిత తల్లి వివరించారు.విద్యార్థిని అక్షిత అనుమానాస్పద మృతి పట్ల అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తూ, కళాశాల ఎదుట పీడీ ఎస్ యూ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. బాధ్యులైన సంబంధిత హౌస్ మాస్టర్,ప్రిన్సిపాల్ ను సర్వీస్ నుండి రిమూవ్ చేయాలని, అమ్మాయి కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని,కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని పి.డి.ఎస్.యు ఉమ్మడి జిల్లా కార్యదర్శి కూతాటి రాణా ప్రతాప్, ఉపాధ్యక్షులు గడ్డం శ్రీకాంత్ డిమాండ్ చేశారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థుల దుర్మరణం

**సూర్య, ఓదెల**



ఓదెల మండలం గోపరపల్లి గ్రామ శివారులో సోమవారం రాత్రి జరిగిన ద్విచక్ర వాహన ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు దుర్మరణం చెందారు. ఒకే వాహనంపై ముగ్గురు వ్యక్తులు ప్రయాణం చేస్తూ ప్రమాదవశాత్తు వాహనం అదుపుతప్పి పడిపోవడంతో ప్రమాదం జరిగినట్టు పోలీసులు పేర్కొన్నారు. మృతులలో ఒకరు గోపరపల్లి గ్రామానికి చెందిన దాసరి వంశీకృష్ణారెడ్డి కాగా ఇంకొకరు పెగడపల్లి గ్రామానికి చెందిన జీల మహేష్గా పేర్కొన్నారు. మృతులు ఇద్దరు ఇంటర్ ఫస్టియర్ చదువుతున్నారు. అతివేగంగా వాహనాన్ని నడిపి ప్రమాదానికి కారణమై సుగ్లాంపల్లి గ్రామానికి చెందిన పసిడ్ల సంజయ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోత్కపల్లి ఎస్సై ఎన్. శ్రీధర్ తెలిపారు.

## కరీంనగర్‌లో కొనసాగుతున్న ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ కమీషనరేట్ వ్యాప్తంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రజల భద్రత దృష్ట్యా తీసుకునే చర్యల్లో భాగంగా మంగళవారం నాడు కరీంనగర్ కమిషనరేట్ ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ట్రాఫిక్ ఏసిపి సర్వర్ మాట్లాడుతూ ఈ స్పెషల్ డ్రైవ్ నందు నెంబర్ ప్లేట్లు లేని, ట్యాంపరింగ్ చేయబడిన, రిజిస్ట్రేషన్ కానీ వాహనాలను గుర్తించి వారికి ఈ చలాన్ ద్వారా జరిమా నాలు విధించామన్నారు. అంతేకాకుండా వాటికి అప్పటికప్పుడు నెంబరు ప్లేట్లు బిగించేలా చర్యలు చేపట్టామన్నారు. నెంబర్ ప్లేట్లు బిగించినటువంటి వాహనాలను వదిలిపెట్టారు. నెంబర్ ప్లేట్లు లేని వాహనాలతో తిరగకూడదని, కాదని రోడ్లపై ప్రయాణిస్తూ పట్టుబడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలు పాటించడంవల్ల ఇతర వాహనదారులకు సహకరించినట్లే కాకుండా వ్యక్తిగత భద్రత కూడా సాధ్యమవుతుందన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ నందు దాదాపు 75 పైగా ద్విచక్ర వాహనాలను గుర్తించి పట్టుకున్నామన్నారు. ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించినటువంటి వాహనదా రులని గుర్తించడమే కాకుండా వారికి ఈ చలాన్ ద్వారా జరిమాన కూడా విధిస్తామన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో ఇకపై నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా సహకరించాలని కోరారు. ట్రాఫిక్ నియమాలు పాటించకుండా పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతా యన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రమేష్, సబ్ ఇన్స్పెక్టర్లు రాజు, సాగర్, శ్రీకాంత్ లతో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్పొరేటర్ జంగిలి సాగర్ పై రౌడీషీట్ ఓపెన్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బీఆర్ఎస్ కార్పొరేటర్ జంగిలి సాగర్ పై పోలీసులు రౌడీషీట్ ఓపెన్ చేశారు. ఐదు క్రిమినల్ కేసుల్లో నిందితునిగా ఉన్న సాగర్ పై రౌడీ షీట్ ఓపెన్ చేస్తున్నట్టు కరీంనగర్ రూరల్ సబ్ డివిజన్ పోలీసులు ప్రకటించారు. రిటైర్డ్ టీచర్ కు చెందిన భూమిని సేఫ్ గా ఉంచాలంటే రూ.40 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేసిన సాగర్ ఆ రహదారి మధ్యలోంచి రోడ్డును కూడా వేయించాడు. దీంతో సదరు భూమి యజమాని సాగర్ తో రాజీ కుదుర్చుకునేందుకు తలొగ్గాల్సి వచ్చింది. ఈ క్రమంలో సదరు రిటైర్డ్ ఉపాధ్యాయుని నుండి రూ. 10 లక్షలకు ఒప్పందం కాగా అందులో రూ. 2 లక్షలు అతని కూతురు అకౌంట్ కు బదిలీ చేసిన బాధితుడు మిగతా రూ. 8 లక్షలు నేరుగా ఇచ్చానని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సాగర్ డబ్బు డిమాండ్ చేసినప్పటి వీడియో కూడా పోలీసులకు బాధితుడు అందజేశారు. ఈ క్రమంలో సాగర్ ను కొత్తపల్లి పోలీసులు అరెస్ట్ చేయగా కోర్టు అతన్ని జ్యుడిషియల్ రిమాండ్ కు పంపింది. అయితే పలు ఆరోపణలు ఎదుర్కొన్న సాగర్ పై ఇప్పటికే ఐదు క్రిమినల్ కేసులు నమోదు కావడంతో అతనిపై రౌడీ షీట్ ఓపెన్ చేయాలని పోలీసు అధికారులు నిర్ణయించారు. జంగిలి సాగర్ పై క్రైం నంబర్ 515/2011లో సెక్షన్ 447, 186 r/w 34 ఐపీసీ, క్రైం నంబర్ 90/2022లో సెక్షన్427, 290, 324 r/w 34 IPC, క్రైం నంబర్ 164/2023 సెక్షన్ 147, 148, 452, 427 r/w 149 IPC, క్రైం నంబర్ 31/2024, సెక్షన్ 447, 427, 386, 506 IPC, క్రైం నంబర్ 35/2024, సెక్షన్ 386, 506 IPCలలో కేసు నమోదు అయ్యాయని పోలీసులు తెలిపారు. పోలీస్ మాన్యువల్ నెం.600-1 ప్రకారం రౌడీ షీట్ ఓపెన్ చేశామని కరీంనగర్ రూరల్ ఏసీపీ తాండ్ర కర్ణాకర్ రావు తెలిపారు.

## నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన పొన్నం ప్రభాకర్

**సూర్య గంభీరావుపేట/ముస్తాబాద్**

గంభీరా వూపేట మండలము కోళ్ళ మద్ది గ్రామములో ఉపాధి హామీ నిధులు 20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్న ము ప్రభాకర్, ఈ కార్యక్రమములో ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్,కలెక్టర్ అనురాగ్ జయంతి,ఎస్పీ అఖిల్ మహాజన్,అదనపు కలెక్టర్ పూజారి గౌతమి,తదితరులు పాల్గొన్నారు.

## చదువు పట్ల విద్యార్థులకు ఆసక్తి పెంపొందించాలి

**(మొదటి పేజి తరువాయి)**

సంబంధించి 45 మంది జీవశాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొంటున్నారు. వర్క్ షాప్ ముగిసిన తర్వాత ప్రతి ఉపాధ్యాయునికి సైన్స్కిట్ అందించడం జరుగుతుందని, దీని ద్వారా 40 ప్రయోగాలను విద్యార్థులకు పాఠశాలలో తెలియజేసే అవకాశం ఉందని అన్నారు. విద్యార్థుల్లో పాఠ్యాంశాల పట్ల ఆసక్తి రేకేతించే విధంగా ఉపాధ్యాయులు బోధించాలని, విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే విధానంలో జీవశాస్త్ర ప్రయోగాలను వివరించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కలెక్టర్ పాలకుర్తి మండలం లోని ఫర్టిలైజర్ సిటీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి అక్కడ 10వ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. రాబోయే పదవ తరగతి పరీక్షల సన్నద్ధత, జీవిత లక్ష్యాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు తప్పనిసరిగా ప్రతిరోజు పాఠశాల తరగతులకు అదే విధంగా ప్రత్యేక తరగతులకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు సైతం తప్పనిసరిగా పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులకు హాజరుకావాలని కలెక్టర్ సూచించారు. పది పరీక్షలకు అందుబాటులో ఉన్న 45 రోజులు పక్క ప్రణాళిక ప్రకారం వినియోగించుకుని విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని, విద్యార్థులకు ప్రశాంత వాతావరణం కల్పించాలని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులను ఉపాధ్యాయులు అడాప్ట్ చేసుకొని ప్రతిరోజు ఉదయం వేకప్ కాల్స్ నిర్వహిస్తున్నారని, విద్యార్థులు ప్రతిరోజు ఉదయం లేచి ప్రణాళిక ప్రకారం చదువుకోవాలని కలెక్టర్ సూచించారు. వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వారికి ముఖ్యమైన పాఠ్యాంశాలపై సంపూర్ణ ప్రావీణ్యం కలిగి ఉండే విధంగా పరీక్షలకు సన్నద్ధం చేయాలని అన్నారు. ఫర్టిలైజర్ సిటీ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహిస్తున్న కిచెన్ గార్డెను పరిశీలించిన కలెక్టర్, ఆ కిచెన్ గార్డెన్ లో పెరిగే కూరగాయలు విద్యార్థులకు పౌష్టికాహారం కింద మధ్యాహ్న భోజనం అందించడం తెలిసి సంబంధిత సిబ్బందిని, ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు. కలెక్టర్ వెంట మహేంద్ర టెక్ ప్రతినిధి డాక్టర్ రేవతి బృందం, జిల్లా అకాడమిక్ ఇంచార్జ్ పిఎం షేక్, ఎన్టీపిసి జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయ రాజ్, ఫర్టిలైజర్ సిటీ జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు విమలాదేవి తదితరులు ఉన్నారు.

## నిజాం షుగర్స్ ఫ్యాక్టరీల పునరుద్ధరణ సిఫార్సుల కమిటీ ఏర్పాటు పైహర్షం

**సూర్య -కోరుట్ల**



మూతపడిన నిజాం షుగర్స్ ఫ్యాక్టరీలను పునరుద్ధరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు కమిటీని ఏర్పాటు చేయడం పట్ల తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు . తొమ్మిదేళ్ళ క్రితం బోధన్ (నిజామాబాద్ జిల్లా) , ముత్యంపేట (జగిత్యాల జిల్లా) , ముంభోజిపల్లి (మెదక్ జిల్లా) లలోని షుగర్ ఫ్యాక్టరీలను మూసివేశారని తెలిపారు . మూసివేసిన నిజాం షుగర్ ఫ్యాక్టరీలను పునరుద్ధరించాలని కోరుతూ ధర్నాలు , రాస్తారోకో , పాదయాత్ర , అసెంబ్లీ ముట్టడి వంటి ఆందోళన కార్యక్రమాలను రైతులు చేపట్టారన్నారు . కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సిఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని రాష్ట్ర ఐటీ , పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చైర్మన్ గా , రాష్ట్ర వైద్య , ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కో- చైర్మన్ గా , సభ్యులుగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి , బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి , మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు , మాజీ ఎమ్మెల్యే చంద్రశేఖర్ లను సభ్యులుగా నియమిస్తూ సిఫార్సు కమిటీని వేయడం శుభపరిణామమన్నారు . నిజాం షుగర్ ఫ్యాక్టరీలను పునరుద్ధరిస్తే చెరుకు పంటను సాగు చేసే రైతులకు గిట్టుబాటు అవడంతో పాటు రవాణా భారం తగ్గి ఎంతో మేలు చేకూరుతుందన్నారు . కమిటీ త్వరగా నిజాం షుగర్ ఫ్యాక్టరీలను అధ్యయనం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇచ్చి ఫ్యాక్టరీలను తెరిపించేందుకు కృషి చేస్తుందనే ఆశాభావాన్ని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి వ్యక్తం చేశారు.

# సుంకే రవిశంకర్ నువ్వు ఓ రాజకీయ అజ్ఞానివి..

## - బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు సోమిరెడ్డి వేణు ప్రసాద్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ పై చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఎంపి బండి సంజయ్ కుమార్ చేసిన అభివృద్ధిపై రవిశంకర్ అజ్ఞానిలా మాట్లాడుతున్నారని, లోగడ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పి ఓడగొట్టిన సిగ్గు లేకుండా కనీస అవగాహన సోయి లేకుండా మాట్లాడుతున్నారని బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు సోమిరెడ్డి వేణు ప్రసాద్ ఘాటుగా విమర్శించారు. మంగళవారం కరీంనగర్లోని జిల్లా పార్టీ కార్యాలయంలో బిజెపి దళిత నాయకులతో కలిసి మాట్లాడారు. సుంకర శంకర్ ఇంతకుముందు ఎమ్మెల్యే ఎట్లాయ్యాడో



అర్థం కావడం లేదన్నారు. కనీస విషయ పరిజ్ఞానం , అవగాహన లేని సుంకే రవిశంకర్ ఎంపీ బండి సంజయ్ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. కరీంనగర్ పార్లమెంటు పరిధిలో గతంలో ఎప్పుడూ లేనివిధంగా బండి సంజయ్ కుమార్ ఎనలేని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని,. సుమారుగా తొమ్మిది వేల కోట్ల నిధులు వివిధ అభివృద్ధి పనుల కోసం తీసుకువచ్చిన ఘనత ఎంపీ బండి సంజయ్ కుమార్ దేనన్నారు. బిఆర్ఎస్ నాయకులకు ఈ విషయంలో ఏమైనా అనుమానాలు ఉన్న నివృత్తి చేసుకోవచ్చని, దమ్ము ధైర్యం ఉంటే చర్చకు రావాలని ఆయన ఈ సందర్భంగా విసిరారు . ప్రధానంగా పార్లమెంటులో జరిగిన అభివృద్ధి , బిజెపి మోడీ ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న విశ్వాసంతో తిరిగి బండి సంజయ్ కుమార్ జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలవబోతున్నారన్నారు. ఇకనైనా నోరు దగ్గర పెట్టుకుని మాట్లాడితే మంచిదని, లేకపోతే సుంకేరవిశంకర్ భరతం పడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు జానపట్ల స్వామి, తూర్పాటి రాజు, ప్రవీణ్ ,పురం హరీ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ వర్ధంతి నివాళులు

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో గాంధీజి 76వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీజీ మన దేశానికి స్వతంత్రం తెచ్చిన నాయకుడని, జాతిపిత గ్రహితా ఆయన బ్రిటిష్ వారిని ఎదిరించి అందరిని కలుపుకొని స్వాతంత్రం తెచ్చాడని, ఉప్పు సత్యాగ్రహం చేశాడని ఆయనను మనం ఎన్ని చేసినా మర్చిపోలేని జ్ఞాపకాలని ఆ భారత దేశంలో ప్రతి ఒక్క పౌరుడు మార్వలేని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు తూముల శ్రీనివాస్ నాయి, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి రావుల శ్రీనివాస్ గౌడ్ , మండల్ నాయకులు బుర్ర కనకయ్య గౌడ్, గుంటి శ్రీనివాస్, తాళ్లపల్లి కిరణ్ గౌడ్, సుధ గొని శ్రీనివాస్ గౌడ్, గోదర చరణ్ కుమార్, సుధగొని పరశురాములు గౌడ్, సానగొండ కనకయ్య,గుంటి మధు,పొట్ట శ్రీనివాస్,రావుల



కృష్ణ,సాన కొండ నరసింహస్వామి, సానకొండ ఐలయ్య, శ్రీనివాస్., కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుంగ్ ఫూ, కరాటేలో పతకలు సాధించిన కోరా జాన్సన్ విద్యార్థులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**





ఈ నెల 28వ తేదీన నగరంలోని పద్మావతి కళ్యాణ మండపంలో జరిగిన మూడవ స్టేట్ లెవల్ ఆల్ స్టైల్ కుంగ్ ఫూ కరాటే చాంపియన్షిప్ నిర్వహించారు. ఇందులో నగరంలోని కోరా జాన్సన్ పాఠశాల విద్యార్థులు పాల్గొని విశిష్ట ప్రతిభ కనబరిచి 5వ తరగతి విద్యార్థులు లాస్యశ్రీ గోల్డ్ మెడల్, మొదటి బహుమతి, ఏమ్.మనస్విని సిల్వర్ మెడల్ రెండవ బహుమతి,2వ తరగతి రుత్విక్ వెండి బహుమతులు సాధించారు. దీనికి గాను పాఠశాల యాజమాన్యం గెలుపొందిన విద్యార్థులకు పుష్ప గుచ్ఛం ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డిలు పాల్గొన్నారు. చయవుతో పాటు మా సంస్థ కుంగ్ఫు కరాటేలో కూడా విద్యార్థులకు తగిన శిక్షణ కల్పిస్తుందని పేర్కొన్నారు.

# పౌర హక్కులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి.

## - గిర్ధావర్ రజనికాంత్ రెడ్డి

**సూర్య,కరీంనగర్ రూరల్**



పౌర హక్కులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని గిర్ధావర్ రజనికాంత్ రెడ్డి అన్నారు. మండలంలోని ఫకీర్ పెట్ గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని సర్పంచ్ కటుకం నందయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గిర్ధావర్ రజనికాంత్ రెడ్డి హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం పౌరులందరికీ సమాన హక్కులు కల్పించిందన్నారు. ఒకరు ఇంకొకరిపై వివక్ష చూపితే చట్టారీత్యా నేరం అవుతుందన్నారు, ప్రజలు పౌర హక్కులపై అవగాహన కలిగి ఉన్నప్పుడే సమాజంలో మార్పు వస్తుందన్నారు. కుల వివక్ష లేకుండా గ్రామంలో సోదరభావంతో కలిసిమెలిసి ఉండాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఉప సర్పంచ్,అంగన్వాడీ టీచర్ నీల, ఆశ వర్కర్ గ్రామస్థులు,అంబేద్కర్ సభ్యులు పాల్గోన్నారు

# నకిలీ మందులు అమ్ముతున్న మెడికల్ షాపుల పై చర్యలు తీసుకోవాలి

## - సీపీఐ నాయకులు డిమాండ్

**సూర్య గన్నేరువరం**



మండల పరిధిలోని పలు గ్రామాలలో ఉన్న మెడికల్ షాపులు నకిలీ మందులు అమ్ముకుంటూ ప్రజల ప్రాణాలతో చెలగాటం అడుతున్నారని మండల సిపిఐ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలు చిన్న వ్యాధులు వచ్చిన మెడికల్ షాపులను ఆశ్రయిస్తే వారు వారికి తోచినట్టుగా మందులు అమ్ముకుంటూ డబ్బులు దండుకుంటున్నారని, ఏమీ తెలియని ప్రజలను వాళ్ల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, ఈమధ్య మెడికల్ మాఫియా ఇష్టారాజ్యంగా నకిలీ మందులు ఇచ్చి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని డ్రగ్స్ కంట్రోల్ అథారిటీ వాళ్లు చూసి చూడకుండా మెడికల్ షాపులను ఇష్టారాజ్యంగా వదిలేస్తున్నారని, నకిలీ మందులు ఇచ్చి మందులను అధిక ధరలకు విక్రయిస్తున్నారని వారి మీద వెంటనే డ్రగ్స్ కంట్రోల్ అథారిటీ వాళ్లు చర్యలు తీసుకోవాలని సిపిఐ భారత కమ్యూనిస్టు పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు కాంతాల అంజి రెడ్డి,చోక్కల శ్రీశైలం, ఆంజనేయులు, చోక్కల్ల శ్రీనివాస్ ,గూడెల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మగాంధికి తెలుగుదేశం పార్టీ నివాళులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మహాత్మా గాంధి వర్ధంతి సందర్భంగా గాంధీ రోడ్డులోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కళ్యాడపు ఆగయ్య అధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కళ్యాడపు ఆగయ్య, సందభోయిన రాజేశం, రోడ్డ శ్రీధర్, ఎర్రోజు హయగ్రీవ చారి, ఏస్ కె. హైమ ద్. ఎర్రవెల్లి రవీందర్, ఇట్ట మల్లేశం, సాయిళ్ళ రాజమల్లయ్య, ఎర్రవెల్లి వినీత్,వేలుముల లక్ష్మణ్ రావు, సర్దార్ జోగెందర్ సింగ్, మేకల రాయమల్లు, గన్నేవరం రమేష్ గార్లతోపాతు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతంలోని ఓటర్లు చేరుకోవడమే

# లక్ష్యంగా గావ్ చలో అభియాన్...

## - బిజెపి సీనియర్ నేత, ప్రోగ్రాం రాష్ట్ర కన్వీనర్ రంజిత్ మోహన్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

గ్రామీణ ప్రాంతాల్లోని ఓటర్లను చేరుకోవడమే లక్ష్యంగా బిజెపి జాతీయ నాయకత్వం గావ్ చలో అభియాన్ పేరిట కార్యక్రమం చేపట్టిందని బిజెపి సీనియర్ నేత, ప్రోగ్రాం రాష్ట్ర కన్వీనర్ రంజిత్ మోహన్ తెలిపారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో గావ్ చలో అభియాన్ ప్రోగ్రాం జిల్లా కన్వీనర్ మేకల ప్రభాకర్ యాదవ్ అధ్యక్షతన ప్రోగ్రాం సన్నాక సమావేశం జరిగింది . ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ వచ్చేనెల ఫిబ్రవరి నుండి జిల్లాలో జరగనున్న గావ్ చలో అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి బిజెపి శ్రేణులు అందరూ కృషి చేయాలన్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలోని ఓటర్లను చేరుకొని, బిజెపి మోడీ ప్రభుత్వం సాధించిన విజయాలను హైలెట్ చేయడమే లక్ష్యంగా కార్యక్రమం కొనసాగుతుం దన్నారు. ముఖ్యంగా ప్రోగ్రాం ఇన్చార్జులు గ్రామాలు , అన్నీ పట్టణ బూత్ ల లో పర్యటించి ఓటర్లతో మమేకమై ప్రభుత్వ విధానాలు కార్యక్రమాలను వివరిం చాలన్నారు. అలాగే గ్రామీణ భారత అభివృద్ధికి బిజెపి కట్టుబడి ఉందని, ప్రభుత్వ పనితీరును చాటిచెప్పే విధంగా ప్రచారం కొనసాగించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పార్టీని మరింత బలోపేతే చేయడమే లక్ష్యంగా బిజెపి



శ్రేణులంతా పనిచేయాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. ఇట్టి సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావ్, ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, వెంకటరెడ్డి, రంగు భాస్కరాచారి , జిల్లా అధికార ప్రతినిధులు బోంతాల కళ్యాణ్ చంద్ర, జానపట్ల స్వామి, అలివేలు సమ్మిరెడ్డి, మీడియా కన్వీనర్ కటకం లోకేష్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దురుశెట్టి సంపత్ , బండారి గాయత్రి, మైనార్టీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్, అసెంబ్లీ కన్వీనర్ లు ముత్యాల జగన్ రెడ్డి , గౌతమ్ రెడ్డి దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు సోమి డివేణు ప్రసాద్, అసెంబ్లీ కన్వీనర్లు మండల అధ్య క్షులు రాపాక ప్రవీణ్, సుగుర్తి జగదీశ్వరా చారి, మాడిశెట్టి సంతోష్, అనిల్ , అశోక్ , శ్రీనివాస్,హరి , బండ రమణారెడ్డి పాల్గొన్నారు.

# గోపాల్ పూర్ లో సివిల్ రైట్స్ డే

**సూర్య గన్నేరువరం**

గన్నేరువరం మండల పరిధిలోని గోపాల్ పూర్ గ్రామంలో మంగళవారం సివిల్ రైట్స్ డే



నిర్వహించారు. ఈసందర్భంగా అధికారుల ఆద్వర్యంలో సమావేశం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. అంటరానితనం, కులవివక్ష తదితర అంశాలపై వివరించి పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ చంద్రారెడ్డి, పోలీసు సిబ్బంది,సర్పంచ్ నగేష్, పాలకవర్గం, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.


# గమనిక

క్లాసీఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంట్టున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## CHANGE OF NAME

I MYADARAM CHANDHRA SHEKAR, S/o. MYADARAM BHOOMAIAH CHARI, R/o. HNo. 1-10-184/A, KALANAGAR ST-1 METPALLY, JAGITHYAL(D) NOW I CHANGED MY NAME AS MYADARAPU CHANDHRA SHEKAR, S/o. MYADHARAPU BHOOMAIAH CHARI

## CHANGE OF NAME

I MYADARAM GANGAMMA, W/o, MYADARAM BHOOMAIAH CHARI, R/o. HNo. 1-10-184/A, KALA NAGAR ST-1 METPALLY JAGITHYAL(D), NOW I CHANGED MY NAME AS MYADARAPU GANGAMMA, W/o. MYADHARAPU BHOOMAIAH CHARI

## CHANGE OF NAME

I MYADARAM BHOOMAIAH CHARI, S/o. NARAYANA R/o. HNo. 1-10-184/A KALA NAGAR, ST-1 METPALLY, JAGITHYAL(D), NOW I CHANGED MY NAME AS MYADARAPU BHOOMAIAH CHARI, S/o. NARAYANA

# రాజకీయాలు ఎన్నికల వరకే

## - అభివృద్ధి సంక్షేమం నిరంతరం పాటు పడడమే బి అర్ ఎస్ లక్ష్యం ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

రాజకీయాలు ఎన్నికల వరకే అని అభివృద్ధి సంక్షేమం నిరంతరం పాటు పడడమే బి అర్ ఎస్ లక్ష్యం అని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలం లక్ష్మి పూర్ గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిదులు 20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత తో కలిసి మంగళవారం ప్రారంభించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 3లక్షల50వేల తో నిర్మించనున్న ప్రహరీ గోడకు, 6 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి,గంగమ్మ ఆలయం వద్ద 7 లక్షలతో బతుకమ్మ ఘాట్,సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు లక్ష్మి పూర్ గ్రామంలో సీడ్ ప్రాసెస్ యూనిట్ పనులు దాదాపు పూర్తి కావచ్చింది.రైతులకు చాలా ఉపయోగం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ హయాంలో ప్రతి వేసవిలో నేడు చెరువు జల కళ ను సంతరించుకున్నాయి, కానీ నేడు చెవులు జల కళ లేక వెలవెల బోతున్నాయి అన్నారు. ఎస్సారెస్పీ నీరు ఇతర ప్రాంతాలకు మళ్లించి జగిత్యాల



నియోజకవర్గ చిట్ట చివరి గ్రామాలకు అన్యాయం చేస్తున్నారు అని విమర్శించారు. అధికార,ప్రతిపక్ష పార్టీలు అని సంబంధం లేకుండా ప్రజల శ్రేయస్సు కోసం కొట్లాడాలి అని కోరారు. డబల్ బెడ్ రూం ఇండ్లు నిర్మాణం నిరుపేదలు ఆత్మ గౌరవం తో ఉండే విధంగా నిర్మించామని, కొంత మౌలిక సదుపాయాల అభివృద్ధి జాప్యం జరిగింది అని అన్నారు. గృహ నిర్మాణ శాఖ మంత్రిని కలిసి సమస్య తెలిపామనిపూర్తి అయ్యే విధంగా కృషి చేస్తామని భరోసా ఇచ్చారన్నారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమం లో విద్య బోధన, ప్రతి బడి లో నాణ్యంగా అల్పాహారం,మధ్యాహ్న భోజనం వసతి కల్పించారు అని మన ఊరు మన బడి తో ప్రభుత్వ బడుల రూపురేఖలు మారాయి,మౌలిక సదుపాయాలు మెరుగు అయ్యాయన్నారు. జెడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ ఆదర్శవంతమైన రైతులు ఉన్న గ్రామం లక్ష్మి పూర్, మిషన్ కాకతీయ కార్యక్రమం తో భూగర్భ జలాలు పెరిగాయి అన్నారు. ప్రజలకు మార్పు కావాలని చెప్పిన ప్రతిపక్షాలు కరెంట్ కోతలతో మార్పు తెస్తున్నారు అని ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెరుకు జాన్,ఎంపీటీసీ సునీత లక్ష్మణ్,ఉప సర్పంచ్ రఘు,మండల పార్టీ అధ్యక్షుడు బాల ముకుందం,గ్రామ శాఖ అధ్యక్షులు సత్తి రెడ్డి,ఆత్మ ఛైర్మెన్ రాజీ రెడ్డి,ఎంపిడిఓ రాజేశ్వరి,నాయకులు చంద్ర రెడ్డి,పురిపాటి రాజిరెడ్డి,రాజేష్,సత్యం,రమేష్, నరేందర్ ,వినీత్, రవి, మనోహర్, సర్పంచ్ లు గోడిసెల గంగాధర్,బొడ్డు దామోదర్, మహేశ్వర రావు, రజిత శేకర్, ఏ ఈ రాజ మల్లయ్య, ఎంపిఓ రవి బాబు,గ్రామ నాయకులు,వార్డు సభ్యులు,గ్రామ మండల నాయకులు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సూర్య జగిత్యాల

## బీమారంలో గాంధీజీ వర్ధంతి

**సూర్య మేడిపల్లి/బీమారం**



మండల కేంద్రములోని బీమారం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవంణలో మంగళ వారం రోజు గాంధీజీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుష్టు వ్యాధి నివారణ కై ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చేక్కపెల్లి అరుణ,ఉప సర్పంచ్ బస్వరాజుల రాజు,డాక్టర్ మహంత్,ఏ ఎన్ ఎం సుశీల,సుమలత,కారోబార్ వనిత కు ఆశా వర్కర్ సంజ్య,అంగన్వాడీ శ్యామల,నాయకులు చెక్కపెల్లీ రఘు,ఎండీ రాయబోస్,లక్కం రాజం లు పాల్గొన్నారు.

## పట్టణ కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షునిగా ప్రవీణ్

**సూర్య, కోరుట్ల టౌన్:**



పట్టణ కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షునిగా గుర్రాల ప్రవీణ్ ను రాష్ట్ర ఓబీసీ సెల్ చైర్మన్ నూతి శ్రీకాంత్ , కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు ఆదేశాల మేరకు నియమించినట్లు జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## మహాత్ముని కి ఘన నివాళులు

**సూర్య- కోరుట్ల**



జాతి పిత మహాత్మా గాంధీ 76వ వర్ధంతి సందర్బంగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఘన నివాళులు అర్పించారు. కోరుట్ల పట్టణం లోని జువ్వాడి భవన్ లో జరిగిన కార్యక్రమం లో మాట్లాడుతుమోహన్ దాస్ కరం చంద్ గాంధీ నెత్రుత్వం లో భారత జాతీయ కాంగ్రెస్ అహింస పద్ధతుల్లో పోరాడి దేశానికి స్వతంత్ర ము తెచ్చింది అని అన్నారు. ఈ కార్యక్రమం లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతమ్ రాజాం, పెరుమాండ్ల సత్యనారాయణ, మచ్చ కవిత, నయీమ్, మేకల నర్సయ్య ,ఎంబేరి సత్యనారాయణ, చిట్మెల్లి రంజిత్ ,శ్రీరాముల అమరేందర్, నే మురిభూమయ్య,చిట్యాల లక్ష్మీనారాయణ, రత్నాకర్, రాంబోల్ సత్యపాల్, వెంకటస్వామి, మ్యాదరి లక్ష్మణ్, గంగన్న ,మండలోజీ చారి, సందీప్ ,వాసం అజయ్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో సమ్మె నోటీసు ఇచ్చిన మధ్యాహ్న భోజన కార్మికులు

**సూర్య జగిత్యాల**



ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బందులు పాల్గొంటామని ఏఐటీయూసీ అనుబంధ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా కలెక్టర్ కు విద్యాధికారికి మంగళవారం సమ్మె నోటీస్ ఇచ్చారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా జాయింట్ ప్లాట్ఫారం ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగే అఖిలభారత సమ్మె జరుగుతుందని జగిత్యాల జిల్లా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుతారి రాములు ఎండి ముక్రం తెలిపారు. ప్రధానంగా దేశవ్యాప్తంగా కార్మికులకు కనీస వేతనం 26,000 కనీస పెన్షన్ 10000 కార్మికులందరికీ ఉండాలని నాలుగు లేబర్ కోడ్స్ సవరణ బిల్లు రద్దు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులను వేతన బిల్లులను వెంటనే చెల్లించాలని పెరుగుతున్న ధరల కనుగుణంగా ఈ బడ్జెట్ లో విచార్జీలు 25 రూపాయలు ఇవ్వాలని కోడిగుడ్లను గ్యాస్ సిలిండర్లు ప్రభుత్వమే సరాపార చేయాలని ప్రతి నెల 5వ తారీఖు లోపు బిల్లులు ఇవ్వాలని తదితర డిమాండ్లతో ఈ సమ్మెలో పాల్గొంటున్నామని తెలిపారు. కార్మిక నేతలు వెన్న మహేష్, చుక్కల లక్ష్మం, రాజం, కొంక భాగ్య, కట్ట లక్ష్మి, జమున, పద్మక్క, పరమేశ్వరి, కళావతి, జమున తదితరులు పాల్గొన్నారు

## అమరులను స్మరించుకోవడం మనందరి బాధ్యత

### జిల్లా పోలీస్ కార్యాలయంలో మహాత్మా గాంధీకి నివాళులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

దేశ స్వతంత్ర పోరాటంలో ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరిస్తూ, గాంధీ వర్ధంతి సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలో రెండు నిమిషాల పాటు పోలీస్ అధికారులు, సిబ్బంది మౌనం పాటించి నివాళులు అర్పించారు. దేశం కోసం, దేశ ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్ర్యం కల్పించడం లక్ష్యంగా వేలాది మంది స్వాతంత్ర్య పోరాటంలో పాలుపంచుకొని తమ ప్రాణాలను సైతం అర్పించారని, వారి త్యాగ ఫలితంగానే నేడు మనమంతా ఆ ఫలాలను అనుభవిస్తున్నామని అన్నారు. అలాంటి త్యాగధనులను స్మరించుకోవడం దేశ పౌరులుగా మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ లు (ఎఆర్) భీమ్ రావ్, జనార్ధన్ రెడ్డి, ఎ ఒ అమర్నాథ్, ఆర్ఐ లు జానీమియా, రామకృష్ణ వేణు, ఆర్ఎస్ఐ లు, డి పి ఒ, సాయుధ ధళా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## హ్యూమన్ రైట్స్ కమీషన్, సమాచార హక్కు చట్టం కమిషన్ లను ఏర్పాటు చేయాలి

### - రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ హెచ్ఆర్ సి సంస్థ విజ్ఞప్తి

**సూర్య జగిత్యాల టౌన్**



తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, సమాచార హక్కు కమీషన్ లను వెంటనే నియమించాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర అధ్యక్షులు అయిల్నేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళ వారం హైదరాబాదులోని తెలంగాణ ప్రజాభవన్ ప్రజావాణి కార్యక్రమంలో విజ్ఞప్తి చేశారు. జగిత్యాల జిల్లా కమిటి వారంతా రాష్ట్ర అధ్యక్షులతో కలిసి వెళ్ళి ముఖ్యమంత్రి కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ రెండు కమీషన్ లు లేక రాష్ట్ర ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. వేలాదిగా పిర్యాదులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. అనంతరం హైకోర్టు రిటైర్డ్ జడ్జ్, తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ మాజీ చైర్మన్ జస్టిస్ చంద్రయ్య ను కూడా వారు కలసి శాలువాతో సత్కరించి వారి సేవల పట్ల కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో నిర్వహించనున్న నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర స్థాయి సర్వ సభ్య సమావేశం నకు జస్టిస్ చంద్రయ్య ను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలిపెల్లి గంగా ప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. ప్రకాష్, హైదరాబాద్ గ్రేటర్ చైర్మన్ ఆర్ కె ప్రసాద్, జగిత్యాల జిల్లా చైర్మన్ నక్క గంగారాం, జిల్లా మహిళా చైర్మన్ పాత రాణి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## వరిలో ఉధృతమవుతున్న కాండం తొలిచే

# పురుగుపై రైతులకు అవగాహన..

**సూర్య ఇబ్రహీంపట్నం**

**ప్రస్తుతం వరి పైర్లు కొన్ని చోట్ల నారుమడి దశలోనూ, మరికొన్ని ప్రాంతాల్లో పిలక దశలోనూ ఉన్నాయి. గత సంవత్సరం యాసంగిలో కాండం తొలిచే పురుగు ఉధృతి వల్ల అధికంగా నష్టపోవటం జరిగిందది. ఈ యాసంగిలో కూడా నారుమడి , పిలక దశల్లో కాండం తొలిచే పురుగు రెక్కల పురుగుల ఉధృతి అధికంగా ఉండటం వల్ల నివారణకు మండల వ్యవసాయ అధికారి దీపిక వర్షకొండ ,ఇబ్రహీంపట్నం గ్రామాల్లో పర్యటించి రైతులకు సలహాలు ,సుచనాలు చేశారు.**



### నష్టం యొక్క లక్షణం:

ఆకు కొన దగ్గర గోధుమ రంగు గుడ్డు ఉండటం ,లార్వా వరి మొలక, టిల్లర్ యొక్క సెంట్రల్ రెమ్మలోకి "డెడ్ హార్ట్" అని పిలువబడే సెంట్రల్ షూట్ ఎండిపోవడానికి కారణమవుతుంది, పెరిగిన మొక్కలో ముట్టడి సంభవించినట్లయితే, మొత్తం పానికిల్ ఎండిపోయి "తెల్ల చెవి"గా పిలువబడుతుంది . ప్రభావిత రెమ్మలు, పానికిల్స్‌ను చేతితో సులభంగా లాగవచ్చు.

### నివారణ చర్యలు:

15 రోజుల వయసున్న, పిలకదశలో ఉన్న వరిపైరులో తప్పకుండా ఎకరాకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు 10 కిలోలు లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4జి గుళికలు 8 కిలోలు లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 0.4జి గుళికలు 4 కిలోలు, 20-25 కిలోల ఇసుకలో కలిపి బురద పదునులో వేయాలి. మొగిపురుగు నివారణకు సిఫారసు చేయబడని ఇతర 10జి లేదా సేంద్రీయ గుళికలను యూరియాతో కలిపి వేయడం వలన ఎలాంటి ప్రయోజనం ఉండదని రైతులు గమనించాలి. వరి పంట చిరుపొట్ట దశలో రెక్కల పురగుల ఉధృతి గమనించినట్లైతే కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50% ఎస్పి - 400గ్రా./ఎకరాకు లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 60మి.లీ./ ఎకరాకు లేదా ఐసోసైక్లోసీరమ్ 120మి.లీ./ఎకరాకు 200 లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలనీ తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఈఓ నరేష్ , రైతులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

### - సాగునీటి శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తా.- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు



**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

అభివృద్ధి, సంక్షేమం పై సమపాలంగా ప్రత్యేక దృష్టి సారించి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని పెద్దపెల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. మంగళవారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని అంకంపల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ లో నిర్మాణం చేసిన సీసీ రోడ్లను ప్రారంభించారు అదేవిధంగా రూ 20 లక్షలతో నిర్మాణం చేసే నూతన గ్రామపంచాయతీ భవనం. పలు సిసి రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే విజయ రమణారావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని గ్రామల అభివృద్ధి కోసం తన వంతుగా కృషి చేస్తానన్నారు. రైతుల సాగునీటికి ఇబ్బందులు లేకుండా చూస్తామని, హుస్సేన్ మియా వాగులోకి ఎస్సారెస్పీ నీటిని ఎల్లప్పుడూ విడుదల చేసే విధంగా ప్రత్యేక కాల్వను ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. అదేవిధంగా యాసంగిలో వడ్ల కటింగ్ లేకుండా ధాన్యం కాంటాలు వేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామపంచాయతీ నిర్మాణం కోసం రెండు గుంటల భూమిని వారి తల్లిదండ్రుల పేరు మీద విరాళంగా అందజేసిన వేల్పుల నారాయణ, వేల్పుల వెంకన్న లను పూలమాలలు, శాలువాలతో సర్పంచ్ ఆకుల చిరంజీవితో కలిసి సన్మానం చేసి అభినందించారు. ఎస్ ఆర్ ఎస్ పి కాలువల వెంట వారం మూడు ప్రోక్లిన్ మిషన్ లతో పూడిక చెత్తాచెదారం తొలగించామని, అందుకు వాటికి డీజిల్ కోసం సుమారు 8 లక్షల వరకు ఖర్చు అయ్యిందన్నారు. రైతులు తమ పంట పొలాల్లో తీసిన కలుపు చెత్తను కాలువల్లో పడేయకుండా చూడాలని కోరారు. తన ఎమ్మెల్యే ఎన్నికల్లో గెలుపు కోసం కృషి చేసి అధిక మెజార్టీ అందించిన ఉమ్మడి మడిపల్లి గ్రామస్తులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే విజయరమణారావును సర్పంచ్ ఆకుల చిరంజీవితో పాటు వార్డు సభ్యులు గ్రామస్తులు ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్, జెడ్ పి టి సి వంగల తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, నాయకులు ఎండి మునీర్, ఓరుగంటి కొమురయ్య గౌడ్, రావి సదానందం, బంగారు రమేష్, తులా మనోహర్ రావు,అల్లం దేవేందర్, ఎండి సజ్జు, మాదాసు సతీష్, రామిడి తిరుపతిరెడ్డి, పోచాల సదానందం, పనాస మల్లయ్య,ఎండి కలిముద్దీన్, కంచన సంజీవ్, శిలారపు మల్లయ్య, పిట్టల స్వామి, రానవేన శ్రీనివాస్, గీసరాజు,మేడి అశోక్ గౌడ్,రానవేన క్రాంతి, సబ్బని రాజమల్లు,గాజుల మోహన్,తాండ్ర సురేష్, ఆకుల సదయ్య, ఆకుల వివేక్ స్వామి పటేల్, కాసర్ల తిరుపతి, మహిళలు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## పెద్దపల్లి ఎంపీ టికెట్ ఇవ్వాలని వినతి

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి పార్లమెంటు స్థానాన్ని దళిత సామాజిక వర్గానికి చెందిన నాకే ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిసిన దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లిలో జనాభా దృష్ట్యా మాదిగలు అధికంగా ఉన్నా, ఇప్పటివరకు ప్రాతినిత్యం వహించే అవకాశం రాలేదని, స్థానిక నాయకుడికి అవకాశం కల్పించడం ద్వారా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించే అవకాశం ఉంటుందని అన్నారు. గత 38 ఏళ్లుగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్, బిజెపి యువమోర్చా, బిజెపి పార్టీలో వివిధ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేశానని అన్నారు. తనకు ఒకసారి అవకాశం ఇస్తే బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు .

## అప్పన్నపేట విండో ఛైర్మన్ పదవి కోసం బాహా బాహి

### -సొసైటీ వద్ద ఉద్రిక్తత.. ఎన్నిక వాయిదా

**సూర్య-పెద్దపల్లి రూరల్**



సింగిల్ విండో ఛైర్మన్ ఎన్నిక వివాదాస్పదంగా మారి ఉద్రిక్తతకు దారి తీసిన ఘటన పెద్దపల్లి మండలం అప్పన్నపేటలో మంగళవారం చోటు చేసుకుంది. అప్పన్నపేట సింగిల్ విండో ఛైర్మన్ గా ఉన్న దాసరి చంద్రారెడ్డిపై మెజారిటీ డైరెక్టర్లు అవిశ్వాస తీర్మానం పెట్టడంతో ఈనెల 29న సమావేశం నిర్వహించగా 13 మంది డైరెక్టర్లకు గాను 11మంది అవిశ్వాసానికి మద్దతు తెలపడంతో చంద్రారెడ్డి పదవి పోయింది. 29 నా తాత్కాలిక చైర్మన్గా వైస్ చైర్మన్ సంపత్ ను నియమించారు. దీంతో 30 న మంగళవారం చైర్మన్ ఎన్నిక నిర్వహించేందుకు జిల్లా సహకార అధికారి శ్రీమాల ప్రకటించారు. అవిశ్వాసం పెట్టేటప్పుడు డైరెక్టర్ ఆరె తిరుపతికి చైర్మన్ పదవి ఇవ్వాలని మెజారిటీ డైరెక్టర్లు మాట్లాడుకున్నారు. డైరెక్టర్లకు తలో కొంత నజరానా కూడా ముట్టజెప్పినట్లు సమాచారం. ఎలాగు నాకు మద్దతిస్తారని ఆరె తిరుపతి భరోసాతో ఉండగా అందివచ్చిన అవకాశాన్ని తన చాతుర్యంతో వైస్ చైర్మన్ చింతపండు సంపత్ అనుకూలంగా మార్చుకున్నాడు. డైరెక్టర్ల బలహీనతలను గుర్తించి తిరుపతి అందించిన సొమ్ముకంటే ఎక్కువ మొత్తంలో ముట్టజెప్పిన సంపత్ డైరెక్టర్లను తన వైపు తిప్పుకుని క్యాంపు నిర్వహించాడు. పసిగట్టిన అశావాహుడు తిరుపతి తన మద్దతు దారులతో సొసైటీ కార్యాలయం వద్ద ఎన్నిక సమయనికంటే ముందే కాపు కాసారు. సంపత్ తన వర్గంతో కారులో సొసైటీ వద్దకు చేరుకుని కార్యాలయంలోకి వెళ్ళే ప్రయత్నం చేయగా తిరుపతి వర్గీయులు అడ్డుకున్నారు. సంపత్ డైరెక్టర్లను తరలించిన కారులో నగదు తిరుపతి వర్గీయులు పట్టుకున్నారు. కారులోని డైరెక్టర్లను తిరుపతి వర్గీయులు కిందికిదింపి మరో కారులో తన క్యాంపుకు తరలించే క్రమంలో బాహా బాహికి దిగారు. తీవ్ర ఉద్రిక్తత నెలకొనడంతో బసంత్ నగర్ ఎస్సై వెంకటేశ్ ఆధ్వర్యంలో పోలీసులు ఇరు వర్గాలను చెదరగొట్టారు. డైరెక్టర్లను ఇరువర్గాలు వేరే ప్రాంతానికి తరలించారు. సమావేశానికి డైరెక్టర్లు హాజరు కాకపోవడంతో ఎన్నిక బుధవారానికి వాయిదా వేసినట్లు జిల్లా సహకారాధికారి శ్రీమాల తెలిపారు. క్యాంపు రాజకీయం చివరికి ఏమలుపు తిరుగుతుందో చూడాలి.

## మడి పల్లి లో సివిల్ రైస్ డే.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మడిపల్లి గ్రామంలో అధికారులు సివిల్ రైస్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా తాహాసిల్దార్ జావిద్ పాషా మాట్లాడుతూ గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. కుల మతాలకు అతీతంగా అందరూ సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నర్సింగ్,శ్రీనివాస్, విఆర్ఏ దాసరి విష్ణు, గ్రామస్తులు అడిగొప్పుల మోహన్, శ్రీనివాస్ ఉన్నారు.

## రోడ్డు భద్రత-అందరి బాధ్యత...

### - ట్రాఫిక్ సి ఐ సత్యనారాయణ

**సూర్య-పెద్దపల్లి రూరల్**



రోడ్డు భద్రత-అందరి బాధ్యత అని ట్రాఫిక్ సి ఐ సత్యనారాయణ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ రేమా రాజేశ్వరి ఆదేశాల మేరకు రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా రోడ్డు సేఫ్టీ మరియు ట్రాఫిక్ రూల్స్ పై పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసు ఆధ్వర్యంలో లారీ డ్రైవర్ లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ.....అధిక శాతం రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదాల కారణంగానే జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరికీ రోడ్డు భద్రతపై అవగాహన ఉంటే ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. త్రిబుల్ రైడింగ్, రాంగ్ సైడ్ వెహికల్ డ్రైవింగ్,రిజిస్ట్రేషన్ లేకుండా వాహనాలను నడపడం, సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాన్ని నడపడం లాంటివి చేయకూడదని తెలిపారు. ప్రస్తుత కాలంలో యువత ఎక్కువ శాతం రోడ్డు ప్రమాదాల కారణంగా మరణిస్తున్నారు. ఇందుకు కారణం వారు ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా వాహనాలను నడపడం ద్వారానే జరుగుతున్నాయి. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల్లో అధికంగా ద్విచక్ర వాహనదారులపై మరణిస్తున్నారు. ఇందుకు ప్రధాన ప్రధాన కారణం హెల్మెట్ ధరించకపోవడం వలనే, మీ సౌకర్యార్థం కోసం మీ తల్లిదండ్రులు మీకు వాహనాలు అందిస్తే నేటి యువత వాహనాలు అజాగ్రత్త, వేగంతో పాటు ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తు వాహనాలను నడిపిస్తూ రోడ్డు ప్రమాదాలకు గురై కన్నవారికి కన్నీటిని మిగులుస్తున్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, నిబంధనలు పాటించకుండా ఉల్లంఘించిన వారికి జరిమానాలతో పాటు జైలు శిక్ష కూడా తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై దత్తు ప్రసాద్ శర్మ, లారీ డ్రైవర్స్ వ్యాన్ డ్రైవర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

## మిర్చి తోటలో వెలిసిన సినీ తారల చిత్రాలు

### నీ ఏడుపే నా ఎదుగుదల...

**సూర్య ముత్తారం**



రైతుల ఆలోచనలు కొత్త పుంతలు తొక్కుతున్నవి. మిర్చి తోటలో సినీ తారల (హీరోయిన్) అర్ధనగ్న చిత్రాలను 'నీ ఏడుపే నా ఎదుగుదల' అనే కొటేషన్తో ప్లెక్షీలు కొట్టించి మిర్చీ తోటలో ప్రదర్శనగా కట్టారు. పూర్వకాలంలో రైతులు మిర్చి తోటలో నరదృష్టి తగులకుండ దిష్టి బొమ్మలను, కుండలకు రంగులు వేసి తోట మధ్యలో కట్టెలకు ఎత్తుగా పెట్టేవారు. రంగు రంగుల బంతి పూవ్వుల చెట్లను పెట్టేవారు. ఇప్పుడు రైతుల ఆలోచనలు కొత్త పుంతలు తొక్కుతున్నవి. సినీ తారల అర్ధనగ్న చిత్రాలను ప్లెక్షీలు కొట్టించి మిర్చీ తోటలో ప్రదర్శనగా కట్టారు. తోటను చూస్తే మనుషుల (నరుల) దృష్టి తోటపై పడకుండా హీరోయిన్ అర్ధనగ్న చిత్రాలను చూస్తూ వెళ్ళుతున్నారు. వాటెన్ ఐడియా (రైతు జీ ) సర్జీ అంటూ నవ్వుకుంటున్నారు.



## కుష్టి వ్యాధి నివారణకు కృషి చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

కుష్టి వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని ప్రపంచ కుష్టి వ్యాధి నివారణ దినోత్సవం ఏర్పాటు చేసారు. కుష్టి వ్యాధి నివారణకు కృషి చేయాలి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్రటరీ పెండ్లి రమ్య, ఎంఎల్ హెచ్ పీ కర్రావుల. నవ్యశ్రీ, వార్డ్ సభ్యులు బొంగురాల రవి, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్, ఏ.ఎన్.ఎం అంగూరి.విజయ లక్ష్మి, గడ్డం సునీత,మేడ స్వరూప,పంజా సంపత్,పోస్టు మాస్టర్ వెంకన్న, జక్కుల ఆశయలు ,అంగూరి రమేష్, గుండ రాధయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చివరి ఆయకట్టువరకు సాగునీరు అందిస్తాం.

### హుస్సేన్ మియా వాగులో పర్యటించిన ఎమ్మెల్యే.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



చివరి ఆయకట్టువరకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. మంగళవారం కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మడిపల్లి గ్రామం వద్ద హుస్సేన్ మియా వాగును పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ గత నెల రోజులుగా జెసిబిల ద్వారా ఎస్సారెస్పీ కాలువలు మరమ్మతులు చేస్తూ చివరి ఆయకట్టుకు నిరందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. హుస్సేన్ మియా వాగులోకి ఎస్సారెస్పీ నీటిని ఎల్లప్పుడూ విడుదల చేసే విధంగా ప్రత్యేక కాల్వను ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. రైతులు తమ పంట పొలాల్లో తీసిన కలుపు చెత్తను కాలువల్లో పడేయకుండా చూడాలని కోరారు. చివరి ఆయకట్టుకు నీరు అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా ప్రత్యేక జీవో తీయించి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రైతులెవరు అధైర్య పడవద్దని చివర ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దపెల్లి ఎమ్మెల్యేగా చింతకుంట విజయ రమణారావు విజయం సాధించాలని మడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కట్కూరి మల్లయ్య ఆంజనేయస్వామి ,శివాలయంలో 51 కొబ్బరికాయలతో ప్రత్యేక అభిషేకాలు, పూజలు ఎమ్మెల్యే విజయ రమణారావు చేతుల మీదుగా నిర్వహించారు. గ్రామ పురోహితులు సువర్ణ రాజేంద్ర శర్మ పూర్ణ కుంభముతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అడిగొప్పుల రాణి మోహన్, ఎంపీటీసీ పెండ్లి సంపత్, ఉప సర్పంచ్ పిట్టల స్వామి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జడ్పిటిసిని వేదికపైకి రాకుండా అడ్డుకోవడం హేయమైన చర్య

## -బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణారావు

**సూర్య - మానకొండూర్ :**

మానకొండూరులో సోమవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో జడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్ కు డయాస్ పై కుర్చీ ఇవ్వకుండా అవమానించడం సిగ్గుచేటు చర్య అని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణారావు అన్నారు. మానకొండూరు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జీవి రామకృష్ణారావు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మానకొండూర్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో స్థానిక జడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్ ను వేదికపై రాకుండా అడ్డుకోవడం ఏమమైన చర్య అన్నారు. తక్షణమే మానకొండూర్ లోని అంబేద్కర్ విగ్రహం ముందు జడ్పిటిసి శేఖర్ గౌడ్ కు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యేను జీవిఆర్ డిమాండ్ చేశారు. కాలం చెల్లిన జీవోలను చూపించి ప్రజాప్రతినిధులను అవమానపరచడం కాంగ్రెస్ నీచ చరిత్రకు నిదర్శనం అన్నారు. ఎంపీపీ ముద్దసాని సులోచన దొంగ బీసీ



సర్టిఫికెట్ తో ఎంపీపీ అయిందని ఆరోపించారు. మానకొండూరులో అంబెడ్కర్ రాజ్యాంగాన్ని పక్కనపెట్టి కవ్వంపల్లి రాజ్యాంగాన్ని కాంగ్రెస్ నాయకులు కొనసాగిస్తున్నారని తెలిపారు. పార్టీలు మార్చిన నాయకుల మాటలు వింటే ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ భూస్థాపితం కాక తప్పదన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిన కవ్వంపల్లి సత్యనారాయణ కరీంనగర్ జిల్లా ఎమ్మెల్యేలతో పత్రికా సమావేశం ఏర్పాటు చేసి జడ్పిటిసి లను వేదికపై కూర్చునే చట్టం లేదని చెప్పాలని సవాల్ విసిరారు. రాబోయే నాయకులకు ఏం నేర్పాలనుకుంటున్నారో తెలియజేయాలన్నారు. దీనిపై మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ స్పందించి రాజ్యాంగ విలువలను కాపాడాలన్నారు. ఇప్పటికీ రాష్ట్రంలో బీఆర్ఎస్ ఎంపీపీలు ఉన్న మండల పరిషత్తులు ఉన్నాయని అక్కడ ఉన్న కాంగ్రెస్ జడ్పిటిసి లను వేదికపై కూర్చోకుండా అడ్డుకుంటే ఏ విధంగా ఉంటుందో ఎమ్మెల్యే ఆలోచించుకోవాలన్నారు. వంద రోజుల తర్వాత ఆరు గ్యారెంటీలపై బీఆర్ఎస్ అంటే ఏంటో చూపించడానికి బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, జెడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, శంకరపట్నం, గన్నేరువరం, ఎంపీపీలు శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మానకొండూరు సర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, శాతరాజు యాదగిరి, పడాల సతీష్ గౌడ్, ఎడ్ల సతీష్ ,ఎరుకల శ్రీనివాస్ గౌడ్, గోపు ఈశ్వర్ రెడ్డి,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్స్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

## - జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఎస్సీ, ఎస్టీ, బి.సి. మైనారిటీ హాస్టల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్ లలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు అవసరమైన కనీస మౌళిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులతో జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్ళ నిర్వహణపై జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, దివాకర లతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం, ఇతర వసతులతో పాటు నాణ్యమైన విద్య అందించాలని మరియు చదువులో వెనుకబడి ఉన్న విద్యార్థులు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారి విద్యాభివృద్ధికి తోడ్పడాలని అలాగే వారికి వ్యక్తిగత పరిశుభ్రత మరియు మోటివేషన్ తరగతులు, విద్య పట్ల అవగాహన తరగతులు నిర్వహించాలని అలాగే పదవ తరగతి, ఇంటర్, డిగ్రీలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా హాస్టల్ వసతి గృహ అధికారులు మరియు ప్రిన్సిపాల్స్ కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, దివాకర, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జంతు సంరక్షణపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

## - కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జంతు సంరక్షణకు పాటించాల్సిన నిబంధనలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, నిబంధనల మేరకు జంతువులను సంరక్షించాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ, అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ లతో కలిసి జంతు సంరక్షణ చర్యలపై రూపొందించిన పోస్టర్ ను, కుక్క కాటుకు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రూపొందించిన కరపత్రంను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జంతు సంరక్షణకు భారత ప్రభుత్వం జాతీయ జంతు కళ్యాణ మండలిని (ఎనిమల్ వెల్ఫేర్ బోర్డ్ ఆఫ్ ఇండియా) ను స్థాపించిందని, వీధి కుక్కలు



జంతువుల పట్ల సానుభూతితో వ్యవహరించాలని కలెక్టర్ తెలిపారు. కుక్క కాటుకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కుక్క ఒకవేళ కరిస్తే వెంటనే తీసుకోవాల్సిన ప్రథమ చికిత్స పై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51ఏ,జి ప్రకారం అడవులు, సరస్సులు, నదులు వన్యప్రాణులతో సహా సహజ పర్యావరణాన్ని రక్షించడం, జీవుల పట్ల కరుణ కలిగి ఉండడం ప్రతి పౌరుడి కర్తవ్యం అని కలెక్టర్ తెలిపారు. పెంపుడు జంతువులకు తప్పకుండా క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని, వాటిని నిర్దయగా బయట వదిలి వేయవద్దని, పశువులను ఇతర జంతువులను, పక్షులను రవాణా చేసే సమయంలో తప్పనిసరిగా జంతు రవాణా నిబంధనలు పాటించాలని, వన్యప్రాణులను చూస్తే వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించి వాటిని సురక్షిత అటవీ ప్రాంతానికి తరలించుటకు సహకరించాలని కలెక్టర్ తెలిపారు. వీధి కుక్కలను చంపుట వేరే ప్రాంతాలకు తరలించుట, హింసించుట నేరమని, జంతు సంరక్షణ కొరకు సేవ చేయు వారికి, స్వచ్ఛంద సంస్థలకు ప్రతి పౌరుడు సహకరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జాతిపిత మహాత్మాగాంధీ గారి 76వ వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన గాంధీ గారి చిత్రపటానికి డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డితో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తుందని, మహాత్మా గాంధీని గాడ్సే చంపాడని, ఆర్ఎస్ఎస్ ముసుగులో బిజెపి పని చేస్తుందని, నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరం ఉందని అన్నారు. గాంధీ ఆశయాల సాధన కోసం నేటి యువత పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మడుపు మోహన్, పులి ఆంజనేయులు గౌడ్ ,శ్రావణ్ నాయక్, వెన్నరాజ మల్లయ్య ,మల్యాల సుజిత్ కుమార్ ,మల్లికార్జున రాజేందర్ ,పడిశెట్టి భూమయ్య ,విక్టర్, ముస్తాక్, వెన్నం రజిత, రాచర్ల పద్మ ,రామిడి రాజిరెడ్డి, సిరిపురం నాగప్రసాద్, వంగలవిద్యాసాగర్, ఇన్నారెడ్డి, ములకల కవితయోన, గంగుల దిలీప్ కుమార్, రూపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,దన్న సింగ్, పోరండ్ల రమేష్, నెల్లి నరేష్ ,కుంభాల రాజకుమార్, సిరికొండ శివప్రసాద్, అజీమ్, మాదాసు శ్రీనివాస్, పర్వతం మల్లేశం ,మాలోతు మహాలక్ష్మి ,స్వప్న, పరదాల లింగమూర్తి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# బహుళ ఔషధ చికిత్సతో కుష్టువ్యాధి నివారణ

## - జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్

**సూర్య జగిత్యాల**

కుష్టువ్యాధిని త్వరగా గుర్తించి చికిత్స మొదలుపెడితే అంగవైకల్యం రాకుండా కాపడడమే కాకుండా బహుళ ఔషధ చికిత్సతో ఈ వ్యాధి పూర్తిగా నయం చేసుకోవచ్చని జగిత్యాల జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. జాతీయ కుష్టు నివారణ దినోత్సవాన్ని మంగళవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పుప్పాల శ్రీధర్ ఆధ్వర్యంలో జగిత్యాలలోని మోతే వాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిపారు. ఈసందర్భంగా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ ఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిన ప్రతి సంవత్సరం కుష్టు నివారణ దినోత్సవం జరుపుకుంటామని తెలిపారు. ఆ రోజుల్లో సమాజంలో సోషల్ సిగ్మా ఉన్నప్పటికి గాంధీ కుష్టి వ్యాధిగ్రస్తులను సేవ చేశారని గుర్తు చేశారు. కుష్టి వ్యాధి రాగి రంగు మచ్చలు, స్పర్శ జ్ఞానం లేని ఎరుపు రంగు మచ్చలు, మొద్దు బారిన మచ్చలు ఉన్నప్పుడే ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు త్వరగా గుర్తించి ట్రీట్మెంట్ మొదలు పెడితే అంగవైకల్యం రాకుండా కాపాడవచ్చని సూచించారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఎండిటి మాత్రలు ఉచితంగా లభించునని, ఎవరికైనా శరీరం పైన మొద్దు బారిన రాగి రంగు మచ్చలు ఉంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్ ను సంప్రదించాలని సూచించారు. ఈ ప్రోగ్రాంలోజిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పుప్పాల శ్రీధర్ , ప్రోగ్రాం అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి , డాక్టర్ శ్రీనివాస్, , డాక్టర్ స్వాతి ,డాక్టర్ చైతన్య రాణి, డాక్టర్ సంతోష్ , డిపిఎమ్ఓలు హిరియానాయక్ , ఈ దేవ్ సింగ్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.



# బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకో...

## - ప్రజల మనోభావాలతో రాజకీయాలు చేయొద్దు

## - బీఆర్ఎస్ విద్యార్థి,యూత్ నాయకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బండి సంజయ్ మీరు మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడితే బాగుంటుంది... నోరు ఉంది కదా అని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ పై తప్పుడు కూతలు కూస్తే ఇక్కడ చూస్తూ ఊరుకునేవారు లేరని , ఎన్నికలు రాగానే మతం ముసుగులో రాజకీయాలు చేసే బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ పరిదీలో నువ్వు చేసిన అభివృద్ధి ఎంతో చూపించేందు చర్చకు సిద్ధం కావాలని రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఏనుగు రవిందర్ రెడ్డి బీఆర్ఎస్ విద్యార్థి,యూత్ నాయకులు జక్కుల నాగరాజు యాదవ్, భూక్య తిరుపతి నాయక్, ద్యావ మధుసూదన్ రెడ్డి, కేంసారం తిరుపతిలు అన్నారు. కరీంనగర్ లోని మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ బోయినపల్లి వినోద్ కుమార్ నాస్తికుడు అని తప్పుడు కూతలు కూస్తున్నావ్.. బిడ్డా బండి సంజయ్ బోయినపల్లి వినోద్ కుమార్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పార్లమెంటు లో గళమెత్తిన గొప్ప వ్యక్తన్నారు. బండి సంజయ్ నువ్వు ఐదేళ్లలో చేసిన అభివృద్ధి ఏంటో చూపించు...కేంద్రం నుంచి ఏడాదికోసారి రెగ్యులర్ గా వచ్చే నిధులు కూడా నువ్వే తెచ్చినట్లు బిల్డప్ లు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో గవ్వ వంశీధర్ రెడ్డి, బండ వెనుయాదవ్, శ్రావణ్ పటేల్ ,సత్తినేని శ్రీనివాస్, ప్రదీప్, తరుణ్, నవీన్, ఓంకార్, సాయికృష్ణ, జశ్వంత్, శ్రీనివాస్, స్వామి, ప్రదీప్, మణిదీప్, మహేందర్, జీవన్, పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణకు కృషి చేయాలి

## - డాక్టర్ మధు

**సూర్య హుజురాబాద్,**

19 సంవత్సరాల లోపు పిల్లలకు కడుపులో నులిపురుగుల నివారణ కోసం వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఐసిడిఎస్ సిబ్బంది కృషి చేయాలని చెల్పూరు వైద్యాధికారి డాక్టర్ మధు అన్నారు. మంగళవారం హుజరాబాద్ లోని అంగన్వాడీ కేంద్రంలో ఫైలేరియా నిర్మూలన కార్యక్రమంలో భాగంగా నేషనల్ డివార్మింగ్ డే ఆల్బెండజోల్ టాబ్లెట్లు పంపిణీ కార్యక్రమము పై అవగాహన కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నులిపురుగుల నివారణ కోసం ఫిబ్రవరి నెలలో ఆల్బెండజోల్ టాబ్లెట్లను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రేష్మ శిక్షణ కార్యక్రమాన్ని ఇచ్చారు సంవత్సరము నుండి మొదలుపెట్టి 19 సంవత్సరాల బాలబాలికలకు ఆల్బెండజోల్ టాబ్లెట్లు ఇవ్వాలని ఆమె చెప్పారు కడుపులో నులిపురుగులు ఉన్నవారు సరిగా పాఠాలను అర్థం చేసుకోరని చదువులో వెనుకబడతారని అటువంటి వారికి అందరికీ ఆల్బెండు జోల్ టాబ్లెట్లు మింగించాలని ఆమె అన్నారు ఈ శిక్షణా కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ తిరుమల అంగన్వాడి టీచర్లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఓటు వేసే విధానంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్ - IDOC లో ఈవీఎం, వీవీప్యాట్‌ల అవగాహన ప్రదర్శన కేంద్రం ప్రారంభించిన అదనపు కలెక్టర్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ఈవీఎం, వీవీప్యాట్‌ల ద్వారా ఓటు వేయడంపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్ అధికారులను ఆదేశించారు.పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో ఈవీఎం, వీవీప్యాట్‌ల అవగాహన ప్రదర్శన కేంద్రాన్ని మంగళవారం అదనపు కలెక్టర్



ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి కలెక్టరేట్‌కు , %ఐఎంశీఎ% లోని ప్రభుత్వ శాఖల కు వచ్చే ప్రజలకు ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించి వారి సందేహాలను నివృత్తి చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్,ఎన్నికల విభాగం నాయబ్ తహసీల్దార్ పాషా, రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## కుష్టి వ్యాధి రహితంగా గ్రామాన్ని మార్చుదాం

**సూర్య బోయినపల్లి**



మహాత్మా గాంధీ వర్ధంతి జనవరి 30 పురస్కరించుకొని బోయినపల్లి మండలం తడగొండలో వికసిత భారత్ అభియాన్ లో భాగంగా మన గ్రమని కుష్టువ్యాధి రహితంగా మార్చేయందుకు మనం కలిసి కట్టుగా కృషిచేదాం స్మాల్ పాక్స్ పోలియో వంటి వ్యాధుల నెవరణకు మందులు ఉన్నటుగానే కుష్టువ్యాధి చికిత్స కు కూడా మందులు ఉన్నాయి. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా లభిస్తాయి మన ఆరోగ్య కార్యకర్తలు (అశాలు) అనుమానిత కుష్టువ్యాధి కేసులను వీలైనంత త్వరగా గుర్తించడానికి ఇంటింటి సర్వే చేస్తున్నారు. ఈ సర్వే లో చర్మం పై లేత,రాగి,ఎరుపు రంగుగల మచ్చలు ఉన్న వాటిపై స్పర్శ తగిన అవి కుష్టువ్యాధి మచ్చలు కావచ్చు వెంటనే ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి విరిని పంపి అంగవైకల్యం రాకుండా పూర్తి చికిత్స అందించే విధంగా వ్యాధి ని నయము చేయాలి. ఎలాంటి మూఢనమ్మకాలని,అపోహలను నమ్మవద్దు మహాత్మా గాంధీజీ కలలు కన్న కుష్టువ్యాధి రహిత భారత దేశాన్ని నిర్మించేందుకు అని రకాల కృషిచేయాలని ప్రతిజ్ఞ చేశారు. సర్పంచ్ రమేష్, ఉపసర్పంచ్ వరలక్ష్మి కనకయ్య,వార్డు సభ్యులు మినుకుల శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, నాయకులు బుర్ర రాజు, ఏఎన్ఎం వసంత, అంగన్వాడి టీచర్ రాజమణి, లైన్ మెన్ కనుకయ్య, ఆశా వర్కర్లు సునీత, అనసూయ, ప్రజలు పాల్గొన్నారు.

## ఇండో, నేపాల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ రెఫరీ జడ్జిగా అబ్దుల్ మన్నన్

**సూర్య వేములవాడ టౌన్**

కరీంనగర్ పట్టణంలో ఫిబ్రవరి 3, 4వ తేదీలలో జరిగే ఇండో, నేపాల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ కరాటే పోటీలకు వేములవాడకు చెందిన సీనియర్ మాస్టర్ అబ్దుల్ మన్నన్ రెఫ్రి జడ్జిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వేములవాడ శ్రీ చైతన్య స్కూల్ లో శిక్షణ ఇస్తున్న అబ్దుల్ మన్నన్ కు శ్రీ చైతన్య సంస్థల ఏజీఎం ముద్రకోల రాజు బోకే అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుదీష్ కుమారి, డీన్ శేఖర్, ఏఓ సుదీర్, ప్రైమరీ ఇన్చార్జి రజిత, ప్రవళిక, పిపిటి ఇంచార్జ్ మమత, పిఈటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**సూర్య వేములవాడ టౌన్**

వేములవాడ పట్టణంలోని 13వ వార్డు కొనయపల్లెలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసి పదోన్నతి పై వెళ్లిన బూర సదానందం ఎలబాకా అరుణ బదిలీపై వెళ్లిన నేరెళ్ల బాబు ఉపాధ్యాయులకు వేములవాడ మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవి చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. పాఠశాలకు నూతనంగా విచ్చేసిన ఉపాధ్యాయులకు కూడా స్వాగతం తెలియజేస్తూ ఆహ్వానించడం విద్యార్థులు నృత్యాలతో అలరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ గడ్డమీద లావణ్య శ్రీనివాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాణాల సదానందం మండల విద్యాధికారి బి బన్నాజీ మరియు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ప్రసాద్ లక్ష్మణ్ , శ్రీనివాస్, రాంగోపాల్ సుచరిత అరవింద అలాగే గ్రామ ప్రజలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## అమరులకు ఘన నివాళి అర్పించిన జిల్లా అధికారులు

**- హాజరైన అదనపు కలెక్టర్ లు**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



దేశ స్వాతంత్ర్య ఉద్యమ సాధనలో ప్రాణాలను త్యాగం చేసిన అమరులకు ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది సిరిసిల్ల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం ఘన నివాళి అర్పించారు. అదనపు కలెక్టర్ లు ఎన్ ఖీమ్యా నాయక్, పూజారి గౌతమి లు అమరులను స్మరించుకుంటూ 2నిమిషాలు వౌనం పాటించారు. జాతిపిత, మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమర వీరులను ప్రతి ఏటా జనవరి 30 వ తేదీన స్మరించుకుంటూ నివాళులు అర్పిస్తున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లు ఎన్ ఖీమ్యా నాయక్, పూజారి గౌతమి లు మాట్లాడుతూ... మహాత్ముడి గొప్ప ఆలోచనలను ప్రజల్లోకి మరింత తీసుకెళ్లేందుకు సమష్టిగా ప్రయత్నించాలన్నారు. ఈరోజు అమరవీరుల దినోత్సవం సందర్భంగా వీరులకు నివాళులు అర్పించారు. వారి సేవలు, ధీరత్వాన్ని ప్రతిసారీ స్మరించుకోవడంతో పాటు.... వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కంకణబద్దులు కావాలన్నారు.కార్యక్రమంలో డిపిఆర్ఓ మామిండ్ల దశరథం, కలెక్టరేట్ విభాగాల పర్యవేక్షకులు శ్రీకాంత్, రమేష్ , %జుణవీ% శ్రీనివాస్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## AVOPA అధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం

**సూర్య వేములవాడ టౌన్**



AVOPA వేములవాడ యూనిట్ అధ్వర్యంలో ఘన ంగా జాతిపిత మహా త్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం చేపటారు. వక్తలు మాట్లాడుతూ మన జాతి ముద్దుబిడ్డ మహాత్మా గాంధీ గారు శాంతియుత ,అహింసా మార్గంలో స్వాతంత్రాన్ని సాధించి దేశానికి వెలుగు తెచ్చారని, అటువంటి మహానుభావుని వర్ధంతి కార్యక్రమాన్ని అధికారికంగా జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అవోపా వేములవాడ యూనిట్ అధ్యక్షులు వగళ మహేశ్, అధ్యక్షులు తాటికొండ పవన్ కుమార్, మునిసిపల్ కో ఆప్షన్ మెంబర్ కట్కూరి శ్రీనివాస్, కోశాధికారి ఆమెటి శ్రీనివాస్, సభ్యులు మాడిశెట్టి గణేష్, కట్కం జనార్ధన్, పట్టణ వైశ్య సంఘం అధ్యక్షులు రేణికింది అశోక్, ప్రధాన కార్యదర్శి నరాల శ్రీనివాస్, అభ్యుదయ సంఘాల బాధ్యులు ఎర్ర శ్రీనివాస్, కొత్త అనిల్ తనుగుల కిషన్, పైడి కృష్ణమోహన్,భాశెట్టి శ్రీనివాస్ ఉప్పులంచ సత్యనారాయణ, వాసవి డివైన్ క్లబ్ బాధ్యులు వంగళ కిరణ్, కొమురవెల్లి సంతోష్, దైత సంపత్, శ్రీకర్,ఎర్రవెల్లి గణేష్, రాజశేఖర్ పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా వెయ్యి కి పైగా కాంగ్రెస్ లోకి చేరికలు

**సూర్య ముస్తాబాద్**

అధికారము ఉన్నప్పుడు ఒక తీరు,అధికారము లేనప్పుడు ఒక తీరు,అన్నట్టుగా మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ నాయకులు కేటీఆర్,కేసీఆర్ పాలనపై విరక్తి చెంది మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్వర్యంలో కాంగ్రెస్ లోకి భారీ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ అంటే దొరల పాలన,కాంగ్రెస్ అంటే ప్రజల పాలన,అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను త్వరలోనే అమలు చేస్తామని,వచ్చే ఎన్నికలలో కేటీఆర్ ను ఓడగొడుతామని, దమ్ముంటే కెటిఆర్ ను కరీంనగర్ ఎంపీగా పోటీ చేయమని వారు అన్నారు.ముస్తా బాద్ మండలములో జెడ్పీటీసీ నుండి మొదలుకొని అన్ని గ్రామాల సర్పంచ్లు, సామాన్య కార్యకర్తల వరకు కేటీఆర్ పై విసుగు చెంది కాంగ్రెస్ పార్టీలోకి చేరినట్టు తెలిపారు.








## మహాత్మా గాంధీకి మండల పరిషత్ లో నివాళులు

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఆయన అసలు పేరు మోహన్ దాస్ కరంచంద్ గాంధీ. ఆయన అక్టోబర్ 2న 1869 పుట్టారు. కొల్లాయి కట్టి, చేత కర్రబట్టి, నూలు వడకి, మురికివాడలు శుభ్రం చేసి అన్ని మతాలూ, కులాలూ ఒకటే అని చెప్పిన గొప్పవారు. ఎంపీడీవో రాజేందర్ రెడ్డి, ఈఓపిఆర్డి గంగా తిలక్అ,ధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో మాస్టర్ చెఫ్ కాంపిటిషన్

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్లలోని నారాయణ పాఠశాలలో ఘనంగా మాస్టర్ చెఫ్ కాంపిటిషన్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏజీఎమ్ చైతన్య రావు,ఆర్.ఐ. సత్యం రావు,కోర్డినేటర్ శ్రావణి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ప్రిన్సిపాల్ జీమోల్ తల్లిదండ్రులతో ఈ కార్యక్రమాన్ని అనుసరించి ఉపన్యాసించారు. దీనిలో భాగంగా తల్లిదండ్రులకు ఏ.జి.ఎమ్ చైతన్య రావు చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుమన,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామీణ భారత్ బందును విజయవంతం చేయండి

**సూర్య సిరిసిల్ల టౌన్**



కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆల్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో సిరిసిల్లలో సదస్సు ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యాచరణ పై చర్చించారు.సిరిసిల్ల కార్మిక భవనంలో ఆల్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో సదస్సు ఏర్పాటు చేశారు ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల సమ్మె భారత్ బందును విజయ వంతం చేయాలని పిలుపునిస్తూ సదస్సు సాగింది. కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను ప్రతి ఘటించాలని మోడీ ప్రభుత్వ వైఫల్యాలను చార్జిషీట్ ద్వారా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల సమ్మెను,గ్రామీణ భారత్ బందును విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల ట్రేడ్ యూనియన్ నాయకులు కోడం రమణ,కడారి రాములు,గాజుల సాగర్, గోనె ఎల్లప్ప,రమేష్ తదితరులు పాల్గొన్నారు

## పడకల్ గ్రామ పాఠశాలకు 25 వేల రూపాయల విలువగల సామాగ్రి విరాళం

**సూర్య ఎండపల్లి**



మండలంలోని పడకల్ గ్రామ ప్రాథమిక పాఠశాల కు గుల్లకోట కు చెందిన జల్లెల్ల కిరణ్ కుమార్, మంగళవారం 25000 రూపాయల విలువ గల 25టీ షర్ట్స్,25 స్కూల్ బ్యాగ్స్,25 ప్లేట్స్,5 కుర్చీలు,1 గ్రీన్ చాక్ బోర్డు,1 డ్రమ్,1 బుక్స్ ఐరన్ రాక్,1 టైప్ కుర్చీ విరాళంగా అందజేశారు..ఈ సందర్భంగా జల్లెల్ల కిరణ్ కు సర్పంచ్ ,ప్రధానోపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కందిలావణ్య-విష్ణు,ప్రధానోపాధ్యాయులు రవికుమార్,వార్డు సభ్యులు తాళ్లపెల్లి మల్లేశం,జల్లెల్ల కనుకయ్య, మూల శ్రీను,జక్కుల సంజీవ్, సాయికుమార్,ఉపాధ్యాయులు ప్రవీణ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

**- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎస్.డి.ఎఫ్., డి.ఎం.ఎఫ్.టి, సి.డి.పి, సి.ఎస్.ఆర్., సి.బి.ఎఫ్. ఫండ్స్ అభివృద్ధి పనుల పురోగతిపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లాలో ఎస్.డి .ఎఫ్., డి.ఎం.ఎఫ్.టి, సి.డి.పి, సి.ఎస్. ఆర్., సి.బి.ఎఫ్. ద్వారా మంజూరు చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై ఇక నుంచి ప్రతి 15 రోజులకు ఒకసారి రివ్యూ నిర్వహించి పురోగతి సమీక్షిం చడం జరుగుతుందని, ఇప్పటివరకు ప్రారంభం కాని పనులలో అత్యంత అవసరమైన పనులను అధికారులు గుర్తించి వెంటనే ప్రారంభం చేసి రాబోయే సమావేశం నాటికి నివేదిక అందించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ప్రారంభించిన అభివృద్ధి కార్యక్రమాలను వేగవం తంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచిం చారు. రోడ్డు, డ్రైయిన్, లైటింగ్ పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించి త్వరగా పూర్తయ్యే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మంజూరు చేసిన గర్ల్స్ టాయిలెట్ నిర్మాణ పనులు, అంగన్వాడి కేంద్రాల పనులను అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని పూర్తి చేయాలని అన్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద మంజూరు చేసిన పనులలో ప్రారంభించిన వాటిని త్వరగా పూర్తయ్యే విధంగా చూడాలని, జిల్లా వ్యాప్తంగా ఒకే విధంగా బస్సు షెల్టర్లు ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గతంలో వచ్చిన వరదలను దృష్టిలో ఉంచుకొని అవసరమైన చోట డ్రైయిన్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే సమావేశానికి అధికారులు ప్రస్తుతం జరుగుతున్న పనుల వివరాలు, ఆ పనులు పూర్తయ్యే తేదీని తెలియజేస్తూ రిపోర్టు సమర్పించాలని, జిల్లా వ్యాప్తంగా వాటర్ లాగింగ్ జరగకుండా అవసరమైన చోట్ల రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని, వైకుంఠ ధామానికి రోడ్డు మార్గం ఉండే విధంగా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్.డి.ఎఫ్., డి.ఎం.ఎఫ్.టి, సి.డి.పి, సి.ఎస్.ఆర్., సి.బి.ఎఫ్ నిధుల కింద మంజూరు చేసిన పనుల వారిగా కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి గంప రవీందర్, ఈఈ పంచాయతీ రాజ్ బి.గిరీష్ బాబు, పంచాయతీరాజ్ శాఖ ఎస్. ఈ. సిహెచ్. రషీద్, ఈఈ ఆర్ అండ్ బీ సి. రాములు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశం కోసం ప్రాణాలు అర్పించి అమరులైన వారి త్యాగాలు మరిచిపోలేనివి

**- అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించి అమరులైన వారి త్యాగాలను గుర్తిస్తూ భావితరాలకు తెలియజేయడం మన బాధ్యత అని అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ అన్నారు.అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని అమరవీరుల సంస్మరణ దినోత్సవం అధికారులు, ఉద్యోగులు పాల్గొని స్వాతంత్రోద్యమ అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తామనే ధృఢ సంకల్పంతో వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించి అమరులైన అమర వీరుల స్మృత్యర్థం ప్రతి సంవత్సరం జనవరి 30 న అమర వీరుల సంస్మరణ దినోత్సం సందర్భంగా 2 నిమిషాలు మౌనం పాటించడం జరుగుతుందని అన్నారు. భారత స్వతంత్ర పోరాటంలో ఎందరో మహనీయులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి త్యాగం చేసి అమరులుగా నిలిచారని, వారి త్యాగాల ఫలితాలను నేడు మనం అనుభవిస్తున్నామని అన్నారు. వారి పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలియ జేయడం మన బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పవన్ కుమార్, కలెక్టరేట్ ఏ ఓ సుధాకర్,సిబ్బంది, అధికారులు వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను, పోరాటాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

**- అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్**



**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాలను, ప్రాణ త్యాగాలను స్మరించుకుని, వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు సేవలు అందించాలని జిల్లా అధికారులతో అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టర్ సమావేశం మందిరంలో జాతిపిత మహాత్మా గాంధీజి వర్ధంతి సందర్భంగా జిల్లా అధికారులతో కలిసి రెండు నిమిషాలు మౌనం పాటించి, నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యంలో మహాత్మా గాంధీ ప్రత్యేక పాత్ర పోషించారని, గాంధీజీ స్వేచ్ఛ కోసం సత్యం, అహింస మార్గాన్ని ఎంచుకొని పలు ఉద్యమాలు చేశారన్నారు. స్వాతంత్ర్య సమర యోధుల పోరాటాలు, ప్రాణ త్యాగాలు వెలకట్టలేని వని, వారి ఆశయాలను, విలువలను స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో ఆదర్శవంతంగా ముందుకు నడవాలని అధికారులతో అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్న మనం స్వాతంత్ర్య సమరయోధులను ఆదర్శంగా తీసుకొని విధుల పట్ల నిజాయితీగా, నిబద్ధతతో, అంకితభావం కలిగి ఉండి, సమన్వయంతో ప్రజలకు విలువైన సేవలు అందించాలని, తద్వారా మన ప్రాంతానికి, ప్రభుత్వానికి, మన జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, పాల్గొన్నారు.

# మహాత్ముని సిద్ధాంతాలు నేటి పాలకులు, ప్రజలకు ఎంతో స్ఫూర్తిదాయకం

**- ప్రజాస్వామ్య ఫలాలు అందరికీ సమానంగా అందేలా కృషి చేయాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



మహాత్మా గాంధీ సిద్ధాంతాలు నేటి పాలకులు, ప్రజలకు ఎంతో స్ఫూర్తిదాయకం, ప్రపంచదేశాలకే అనుసరణీయమని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. మంగళవారం కలెక్టరేట్లో సమావేశ మందిరంలో వర్ధంతి సంద ర్భంగా అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, దివాకర లతో కలిసి మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్రోద్య మంలో మహాత్మ గాంధీజీ జాతిని ఏకం చేసేందుకు సత్యం, ధర్మం, అహింసాలను ఆయుధంగా మలుచుకొని విభిన్న సంస్కృతి, విభిన్న ఏకత్వాలను ఏకాభిప్రాయంగా తీసుకోని స్వాతంత్ర్య ఉద్యమంలో ఎందరో దేశభక్తుల ఐకమత్యంతో స్వాతంత్ర్యం సాధించారని తెలిపారు. అందరికి ప్రజాస్వామ్య ఫలాలు అందే విధంగా బాధ్యతాయుతంగా అందరి అవసరాలకు అనుగుణంగా ఉండి మనమంతా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. బాపూజీ చూపిన సత్యం, అహింసా మార్గాలు భావిత రాలకు బంగారు బాటగా నిలిచాయని, ఒక సామాన్య కుటుంబంలో జన్మించిన బాపూజీ తాను నమ్మిన సిద్ధాంతాలను ఆచరించి భారత దేశంలోనే కాకుండా ప్రపంచ చరిత్రలోనే తనదైన గుర్తింపు పొందారు. మహోన్నత వ్యక్తిగా అవతరిం చారు. మహాత్ముడి జన్మదినమైన అక్టోబర్ 2ను ఐక్యరాజ్య సమితి 'అంతర్జాతీయ అహింసా దినోత్సవం'గా ప్రకటించింది. ఇది భారతీయులకు ఎంతో గర్వ కారణం. భారతీయులుగా ఆయన నమ్మిన సిద్ధాంతాలను ఆచరించినపుడే ఆయన ఆశయాలకు ఒక అర్థం, పరమార్థమని మహాత్ముడి జీవితం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, దివాకర, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, ఎస్సీ కార్పోరేషన్ ఈ.డి. లక్ష్మి నారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రమాదవశాత్తు ఆటోలో నుండి పడి వ్యక్తి మృతి

**సూర్య ధర్మపురి:**



ఆటో డ్రైవర్ అజాగ్రత్తగా ఆటో తోలడంతో ప్రమాదవశాత్తు ఆటోలో నుండి కింద పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన ధర్మపురి లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ధర్మపురి గ్రామానికి చెందిన మ్యాన సంతోష్, పద్మశాలి అను వ్యక్తి వెల్గటూర్ ఎంపీడీవో కార్యాలయం నందు కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. మంగళవారం ఉదయం ఆటోలో విధులకు వెళు చుండగా రాయపట్నం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ రాందేని గణేశ్ ఆటో అతివేగం, అజాగ్రత్తగా నడుపుతూ బూరుగుపల్లి వద్ద సడన్ బ్రేక్ వేయడంతో ఆటోలో ప్రయాణిస్తున్న మ్యాన సంతోష్ ఆటోలో నుండి కింద పడిపోగా తలకు, ఇతర భాగాలకు తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందిన 108 సిబ్బంది జగిత్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో డాక్టర్ల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. మధ్యాహ్నం సమయంలో సంతోష్ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దత్తాత్రి తెలిపారు.

# అంబేద్కర్ రాసిన రాజ్యాంగం తోనే తెలంగాణ ఏర్పాటు

**- మల్యాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ రాసిన రాజ్యాంగం తోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. మంగళవారం మండల ంలోని మల్యాల గ్రామంలో రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని స్థానిక మాజీ జెడ్పిటిసి లంకసదయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, సామాజిక సంస్కర్తగా ఆయన చేసిన సేవలను భారతదేశంతో పాటు ప్రపంచం ఎల్లప్పుడు మరిచిపోదన్నారు. ఆయన రాసిన రాజ్యాంగం తోనే నేడు బడుగు బలహీన వర్గాలు ప్రజలు చట్టసభల్లో అడుగుపెడుతున్నారని, కుల,మత ,రహిత ఆధునిక భారతదేశం కోసం అంబేద్కర్ జీవిత కాలం పోరాటం చేశారని కొనియాడారు. దళితుల, మహిళల ,కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్ అని, ఆయన అందించిన రాజ్యాంగమే నేటికీ నడుస్తుందని ఆయన సేవలను చరిత్ర ఉన్నన్ని రోజులు మరిచిపోరన్నారు. అంతకు ముందు గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే విజయరమణారావుకు గ్రామ సర్పంచ్ లంక రాజేశ్వరి సదయ్య గ్రామస్తులతో కలిసి డప్పు చప్పులతో స్వాగతం పలికి పూలమాలలు చాలువాలతో ఘనంగా సన్మానించి స్వాగతించారు. అనంతరం గ్రామంలో రూ 20 లక్షల నిధులతో నిర్మాణం చేసే మహిళా భవనం,రూ 30 లక్షలతో నిర్మాణం చేసే సీసీ రోడ్ల పనులను,రూ 20 లక్షలతో గ్రామపంచాయతీ మిగిలి ఉన్న పనులతో పాటు ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ కోసం కృషిచేసిన లంక సదయ్యను ఎమ్మెల్యే విజయ రమణారావుతో పాటు దళిత సంఘాల నాయకులు అభినం దించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనెటి సంపత్, జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ గోపన్న సారయ్య గౌడ్, ఎంపీడీవో రామ్మోహన చారి, తహసిల్దార్ జహీద్ పాషా, ఎంపీటీసీ గడ్డం రామచంద్రం, ఎంపీ ఓ గోవర్ధన్, ధూప దీప నైవేద్య రాష్ట్ర అధ్యక్షులు నిట్టూరి సతీష్ శర్మ, ఉప సర్పంచ్ సంజీవరెడ్డి, వివిధ దళిత సంఘాల రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు,వార్డు సభ్యులు, గ్రామస్తులు, మహిళలు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





# తపాలాశాఖ బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి...

## -కేవలం 399 రూపాయలకే పది లక్షల ప్రమాద భీమా చెక్కు అందజేత

**సూర్య-పెద్దపల్లి రూరల్**

తపాలా శాఖ ద్వారా సరికొత్త భీమా పథకాలు ప్రవేశపెట్టినట్లు వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తపాలా శాఖ పెద్దపల్లి డివిజన్ సూపరింటెండెంట్ పసునూరి ప్రభాకర్ పేర్కొన్నారు. పెద్దపల్లి మండలం గౌరెడ్డి పేట గ్రామ పంచాయతీ ఆవరణలో మంగళవారం పెద్దపల్లి డివిజన్ తపాలా శాఖ సూపరింటెండెంట్ ప్రభాకర్ ఆధ్వ ర్యంలో భీమా పాలసీలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తపాలా శాఖలో ప్రమాద భీమా పాలసీ తీసుకుని గత ఏడాది ప్రమాద వశాత్తు ద్విచక్ర వాహనం ప్రమాదంలో మృతి చెందిన మిట్టపల్లి శంకరమ్మ కుమారుడైన మిట్టపల్లి సంతోష్ కు పది లక్షల ప్రమాద భీమా పాలసీ చెక్కును పెద్దపల్లి డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ ప్రభాకర్ అందించారు.



ఆనంతరం ప్రభాకర్ మాట్లాడుతూ, తపాలా శాఖ ద్వారా సేవలందిస్తున్న అనేక భీమా పథకాలపై ప్రజలకు అవగాహన సమావేశాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పెద్దపల్లి మండలంలోని వివిధ ప్రాంతాల నుండి హాజరైన తపాలా సిబ్బందికి తపాలా భీమా పాలసీలపై అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో తపాలా శాఖ ద్వారా అందిస్తున్న భీమా పాలసీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సంబంధిత పోస్ట్ మాస్టర్లకు సూచించారు. తపాల శాఖ ద్వారా అందిస్తున్న భీమా పాలసీ పథకాలపై ఒక్కొక్కటిగా సమావే శంలో వివరించారు.

అనంతరం గ్రామ సర్పంచి కొమ్ము శ్రీనివాస్ మాట్లాడుతూ, తపాలా శాఖ నేతృత్వంలో ప్రమాద భీమా పాలసీ లు చాలా మంచి ప్రయత్నం అని అతి తక్కువ ప్రీమియం కే అతి ఎక్కువ మొత్తంలో భీమా లభిస్తుంది అని అన్నారు. ప్రతి ఒక్కరు తపాలా శాఖకు చెందిన భీమా పాలసీలను ప్రజలు వినియోగించుకో వాలని సూచించారు. అనంతరం సర్పంచ్ కొమ్ము శ్రీనివాస్ లను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డివిజన్ అసిస్టెంట్ సూపరిం టెండెంట్ ఆకుల సునీల్, పెద్దపల్లి పోస్టల్ ఇన్స్పెక్టర్ నరేష్ అరికాల, పెద్దపల్లి బ్రాంచ్ సీనియర్ మేనేజర్ కొట్టే శ్రీనివాస్, మెయిల్ ఓవర్ సీయర్ బండారి కుమార స్వామి, గౌరెడ్డి పేట బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ పృద్వి , మండలంలోని వివిధ గ్రామాల పోస్ట్ మాస్టర్ లు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నూతన మండల అధ్యక్షుని ఎన్నిక

**సూర్య ఎండపల్లి**



మండలంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోకినపాల్లి సతీష్ అధ్వర్యంలో మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దూమల గంగారాం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ మహాజన నేత మాన్య మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కమిటీ ఎన్నిక లో భాగంగా ఎండపల్లి మండల నూతన కమిటీ ఏర్పాటు చేశారు. మండల అధ్యక్షునిగా చెన్న కుమార స్వామి ,జనరల్ సెక్రెటరీ వడ్కపూరం అశోక్ ఉపాధ్యక్షులుగా అరెల్లి సాగర్ ,వడ్కపురం రవి అధికార ప్రతినిధి మామిడిపల్లి మధుకర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి జిల్లా ప్రధాన కార్యదర్శి అరికిళ్ల సతీష్ బేజ్జాంకి సతీష్ జిల్లా ఉపాధ్యక్షులు ముల్కల శ్రీనివాస్, బొనగిరి కిషన్ ధర్మపురి నియోజకవర్గ ఇన్చార్జి చిర్ర లక్ష్మణ్ గొల్లపల్లి మండల అధ్యక్షుడు చెవుల మద్ది రమేష్ ధర్మపురి పట్టణ ఇంఛార్జి గజ్జల రాజేష్, రెగుంట నర్సయ్య మంతెన లచ్చయ్య బరిగాల సురేష్,ఎనుగందుల సంతోష్ సుంకే తిరుపతి సాగర్ కళ్యాణ్ ప్రవీణ్ వేముర్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కుష్టు నివారణ పక్షోత్సవాలు

**సూర్య జగిత్యాల అర్బన్**

జాతీయ కుష్టు నివారణ దినోత్సవమును డాక్టర్ శ్రీనివాస్ డీప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ ఆధ్వర్యంలో యు పి హెచ్ ఓ మోతే వాడలో ఘనం గా జరిగాయి. డిప్యూటీ డి ఎం హెచ్ ఓ, ఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి రోజున ప్రతి సంవత్సరం కుష్టు వ్యాధి నివారణ దినోత్సవంను జరుపుకుంటామని, గాంధీజీ కుష్టు వ్యాధిగ్రస్తులకు ఎంతో సేవ చేసారని ఈ సందర్భంగా తెలిపారు. ఆ రోజుల్లో సమాజంలో సోషల్ స్టిగ్మా ఉన్నాగాని గాంధీ గారు కుష్టి వ్యాధిగ్రస్తులకు సేవ చేశారని అన్నారు. ఈ వ్యాధిని రాగి రంగు మచ్చలు స్పర్శ జ్ఞానం లేని ఎరుపు రంగు మచ్చలు, మొద్దు బారిన మచ్చలు ఉన్నప్పుడే ఏ ఎన్ ఎం లు ఆశా కార్యకర్తలు త్వరగా గుర్తించి ట్రీట్మెంట్ మొదలు పెడితే అంగవైకల్యం రాకుండా కాపాడవచ్చునని బహుళ ఔషధ చికిత్స తో ఈ వ్యాధి పూర్తిగా నయమవుతుందని తెలిపారు.మరియు మందులు పూర్తిగా ఉచితముగా ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఎండిటి లభిస్తాయని, ఎవరికైనా శరీరం పైన మొద్దు బారిన రాగి రంగు మచ్చలు ఉంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్ కు చూపించుకొని కుష్టు వ్యాధి అవునా కాదా అని నిర్ధారించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ జైపాల్ రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్, వైద్య అధికారులు డాక్టర్ స్వాతి, డాక్టర్ సంతోష్ డి పి ఎమ్ ఓ లు హిరియానాయక్ , ఈ దేవ్ సింగ్, ఏ ఎన్ ఎంలు, ఆశా కార్యకర్తలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన కాడారి లక్ష్మయ్య అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం వారి కుటుంబానికి మాజీ జెడ్పీటీసీ గంట వెంకట రమణా రెడ్డి రూ.5 వేలు, వార్డ్ సభ్యులు బూస బాపన్న వెయ్యి రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## జాతీయ వైద్య రత్న అవార్డుకు ఎంపికైన డా.శరణ్య యాదవ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన ప్రకృతి వైద్య, యోగ నిపుణు రాలు డాక్టర్ శరణ్య యాదవ్ వైద్యరత్న నేషనల్ అవార్డు- 2024 సంవత్స రముకు ఎంపికైనట్లు జాతీయ అవార్డు కమిటీ వారు ప్రకటించడం జరిగింది. అవార్డ్ సెలక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్ మరియు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ ఎన్నిక పత్రాన్ని హైదరాబాదులోని జాతీయ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ వైద్య వృత్తిలో ఉంటూ సేవారంగంలో విశిష్ట సేవలు అందిస్తున్నందుకు ఈ అవార్డ్ కు ఎంపిక చేయడం జరిగిందని, అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సాహిత్యాన్ని ముందు తీసుకోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతిఏటా ఉద్యమకారులు, సంఘ సేవకులు ,రచయితలకు, కవులకు మరియు స్వచ్ఛంద సంస్థలకు అవార్డు అందజేస్తున్నట్లు తెలిపారు. ఇట్టి అవార్డును ఫిబ్ర వరి 11వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ లోని తిరుపతిలో నిర్వహించే బహుజన రైటర్స్ 7వ సౌత్ ఇండియా కాన్ఫరెన్స్ కార్యక్రమంలో డా. శరణ్య యాదవ్‌కు నేష నల్ జాతీయ వైద్యరత్న అవార్డును అందజేయడం జరుగు తుందని తెలిపారు. సౌత్ ఇండియాలోని అన్ని రాష్ట్రాల నుండి దాదాపు 600 మంది డెలి గేట్స్ ఈ కాన్ఫరెన్స్ కి హాజరవుతారని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఎం.గౌతమ్, రాష్ట్ర అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్ బాధ వెంకటేశం పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాలు జరగకుండా భద్రత చర్యలను పాటించాలి

### - అడ్రియాల గనిని సందర్శించిన డి.ఎం.ఎస్.( ఎలక్ట్రికల్)బిశ్వనాథ్ బెహరా

**సూర్య, సెంటినరీ కాలనీ**



విద్యుత్ ప్రమాదాలు జరగకుండా భద్రత చర్యలను తూచా తప్పక పాటించాలని, అనుక్షణం అప్రమత్తతతో విధులు నిర్వహించాలని డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ( ఎలక్ట్రికల్) సౌత్ సెంట్రల్ జోన్(హైదరాబాద్)బిశ్వనాథ్ బెహరా అన్నారు. మంగళవారము ఆయన ఏ. ఎల్ .పి గనిని సందర్శించారు. ముందుగా గని ఆవరణలో గల సబ్ స్టేషన్ లోని ట్రాన్స్ఫారం లను పరిశీలించారు. అనంతరం గని లోపలికి వెళ్ళి లాంగ్ వాల్ 3వ ప్యానల్ ఏర్పాటు కోసం అమర్చిన విద్యుత్తు పరికరాలు, ఏ విధంగా అమర్చడం, వాటి పనితీరు మొదలగు పనులను పరిశీలించి, సంబంధిత అధికారులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్తును ఉపయోగించే సమయంలో రక్షణ సూత్రాలను తూచా తప్పక పాటించాలని, అందుకోసం భద్రత పరికరాలను తప్పక వాడాలని( ధరించాలని), విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని, అనుక్షణం అప్రమత్తతతో విధులను నిర్వహిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ సీతారామం, ప్రాజెక్ట్ ఇంజనీర్ టీ. రఘురాం, ఎస్.ఓ.ఎం. కే.జనార్ధన్, సేఫ్టీ ఆఫీసర్ ఎం. రమేష్, ఎస్ఈ బాలరాజు , ఇ.ఇ అన్వేష్ లతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలకు కృషి

**సూర్య, కోరుట్ల టౌన్**

పట్టణంలోని మున్సిపల్ పారిశుధ్య కార్మికులు జీతాలు రాక ఇబ్బందులు పడుతుంటే వారి సమస్యలకు కృషిచేస్తానని కోరుట్ల నియోజక వర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో ఫోన్ లో మాట్లాడి వచ్చే నెల 1 వ తేదీ వరకు జీతాలు అందేటట్లు చూడాలని సూచించారు. ఈయన వెంట పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, నాయకులు ఆడెపు మధు, వీరబత్తిని దశరథం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు

**సూర్య ఇబ్రహీంపట్నం**



RBSK ఆధ్వర్యంలో ఎనీమియా ముక్తభారత్ ప్రోగ్రాం లో భాగంగా ఇబ్రహీంపట్నం మోడల్ స్కూల్ లో మంగళవారం విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు చేశారు. హిమోగ్లోబిన్ తక్కువగా ఉన్న విద్యార్థులకు తగు సూచనలు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక, ఫార్మసిస్ట్ మాధవి ,ఏఎన్ఎం సోనీ , కళాశాల ప్రిన్సిపల్ దాసరి నవీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్టాఫ్ నర్స్ ( నర్సింగ్ ఆఫీసర్) గా ఎంపికైన కనక రజిత

**సూర్య ఇబ్రహీంపట్నం**



జగిత్యాల జిల్లా వర్షకొండ గ్రామానికి చెందిన కనక రజిత ( తేజస్విని) స్టాఫ్ నర్స్ గా ఎంపికైంది. గత 11 సంత్సరకాలంగా కమ్మరపల్లీ మండలం చౌటుపల్లి గ్రామం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాంట్రాక్ట్ పద్దతిలో స్టాఫ్ నర్స్ గా విధులు నిర్వహిస్తున్నారు. గత ఏడాది ఆగస్టు లో స్టాఫ్ నర్స్ ఉద్యోగానికి కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ( %జదీు%) లో ఆన్లైన్ పరీక్ష రాయగా ఆదివారం వెలువడిన ఫలితాల్లో 85% తో జోన్ -2 లో 61 వ ర్యాంక్ సాధించి వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ లో ఎంపికై ప్రభుత్వ ఉద్యోగం సాధించారు. మంగళవారం ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆర్డర్ కాపీ అందుకుంటున్న అందుకు కుటుంబ సభ్యులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## ఎమ్మెల్యేను కలిసిన డి ఎం ఈ

**సూర్య జగిత్యాల టౌన్**



తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ గా నూతనంగా నియామకం అయిన డాక్టర్ శివప్రసాద్ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను మంగళవారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ శివప్రసాద్ కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ సైఫ్, సూపరిండెంట్ డాక్టర్ రాములు, తదితరులు పాల్గొన్నారు.



## అలరించిన వీడ్కోలు

**సూర్య, కోరుట్ల టౌన్**

పట్టణంలోని జీఎస్ గార్డెన్ లో శ్రీ చైతన్య జూనియర్ కళాశాల నిర్వహించిన వీడ్కోలు పార్టీ ఆహుతులను అలరించింది. విద్యార్థిని, విద్యార్థులు ఆట పాటలు చూపరులను ఎంత గానో ఆకర్షించాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కొప్పుల శ్వేత మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధ తో చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమము లో కళాశాల కరస్పాండెంట్ నలువాల శేఖర్ రెడ్డి, మసిపట్ల రాజేందర్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## మండలంలో బాలల పరిరక్షణ కమిటీ శిక్షణ కార్యక్రమం

**సూర్య, ఇల్లందకుంట**



కరీంనగర్ జిల్లా సంక్షేమ శాఖ సమగ్ర బాలల అభివృద్ధి విభాగం ఆధ్వర్యంలో మంగళవారం హుజురాబాద్ సిడిపిఓ భాగ్యలక్ష్మి అధ్యక్షతన ఇల్లందకుంట ఎంపీడీవో కార్యాలయం నందు మండల బాలల పరిరక్షణ కమిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పావని మాట్లాడుతూ బాలల పరిరక్షణ కమిటీల ఏర్పాటు విధి విధానాలు బాలల హక్కుల పరిరక్షణ మరియు బాలల చట్టాల గురించి బాల కార్మిక, బాల్యవివాహాల నిర్మూలన, లైంగిక వేధింపులు, బ్రూణ హత్యలు నిర్మూలన, విద్యాహక్కు చట్టం వివిధ చట్టాల పైన ముఖ్యంగా గ్రామ స్థాయిలో అంగన్వాడీ కార్యకర్తలు,ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, వివిధ గ్రామస్థాయి అధికారులు అవగాహనా కలిగి ఉండాలని అన్నారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం అందరు సహకరించాలని, 18 సంవత్సరాల లోపు పిల్లలకు సంబంధించి ఏదైనా సమస్య దృష్టికి వస్తే కమిటీ దృష్టికి గాని పోలీసువారి 100 కానీ, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఉచిత నెంబర్ కు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట తహసిల్దార్ రాణి, ఎంపీడీవో శంకర్ , సిడిపిఓ భాగ్యలక్ష్మి, బాలల పరిరక్షణ అధికారి రమేష్, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సూపర్వైజర్ దూడం కుమారస్వామి, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమ దేవి, ఏ పిఎం రమ దేవి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తులసి దాసు, భాస్కర్ రెడ్డి విద్యాశాఖ, హెడ్ కానిస్టేబుల్,పూజారులు, పాస్టర్లు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# అటవీ శాఖ ఉద్యోగుల సంఘం నూతన బాధ్యులకు సన్మానం



**సూర్య జగిత్యాల ప్రతినిధి:** తెలంగాణ జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ జగిత్యాల యూనిట్ నూతన కార్యవర్గం ఆదివారం నాడు ఎన్నికయింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ ఆఫీస్ బేరర్ లను జగిత్యాల ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం, డివిజనల్ ఫారెస్ట్ అధికారి కార్యాలయ సిబ్బంది సన్మానించారు. మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆఫీసు సిబ్బంది నూతన ఆఫీస్ బేరర్స్ ని శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రణీత్ కౌర్, కార్యాలయ సిబ్బంది ఎస్ సంతోష్ కుమార్, డీఎం శ్రీనివాస్, సూపరింటెండెంట్ గౌస్ ఖాన్, కాసుల దయాసాగర్, సదానందం, డిప్యూటీ రేంజ్ అధికారులు అరుణ్ కుమార్, రవికుమార్,



సెక్షన్ ఆఫీసర్లు హమీద్, బీట్ ఆఫీసర్లు నవీన్, గోపాల్, ఫిరోజ్, సిబ్బంది గంగాధర్ క్రాంతి ముజాహిద్ బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## రుణ రాయితీతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు దరఖాస్తులు సమర్పించాలి

**- జి.ఎం. ఇండస్ట్రీస్ ఎస్.మధుసూదన చారి**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

రుణ రాయితీతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు కొరకు దరఖాస్తులను సమర్పించాలని జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఎస్.మధుసూదన చారి మంగళవారం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆహార శుద్ధి సంస్థ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ అనుమతితో పెద్దపెల్లి జిల్లాలో ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రోఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ ప్రైజెస్(%ాపీఖీవీజు%) స్కీం కింద 35 శాతం రుణ రాయితీతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు రుణాలు మంజూరు కొరకు జనవరి 31 నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని రైతులు, మహిళలు, నిరుద్యోగ యువత, స్వయం సహాయ సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, ప్రైవేట్ ఆహార పరిశ్రమలు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామీణ యువత, ఎవరైనా ఆసక్తి కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు. అదే విధంగా రైస్ మిల్లులు, వాటికీ సంబంధించిన సార్ట్ టెక్స్, ఎఫ్.ఆర్.కె. మిషనరికి సంబంధించి సబ్సిడీ రుణ సదుపాయం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. తమ దరఖాస్తును పూర్తి వివరాలతో ఆధార్ కార్డు, పాన్ కార్డు, బ్యాంక్ పాస్ పుస్తకం, కరెంట్ బిల్లు, యూనిట్ యొక్క సంబంధించిన వివరాలతో జిల్లా డి.ఆర్.పి. మియాపురం రామకృష్ణను లేదా సెల్ నంబర్ 6305345388 లో సంప్రదించాలని, తమ దరఖాస్తును సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని రూమ్ నెం. 231 లో గల జిల్లా పరిశ్రమల శాఖ కార్యాలయంలో సమర్పించాలని ఎస్.మధుసూదన చారి తెలిపారు.

## ఎమ్మెల్యేను కలిసిన డి ఎం ఈ

**సూర్య జగిత్యాల టౌన్**

తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ గా నూతనంగా నియామకం అయిన డాక్టర్ శివప్రసాద్ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను మంగళవారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ శివప్రసాద్ కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ సైఫ్, సూపరిండెంట్ డాక్టర్ రాములు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**సూర్య-పెద్దపల్లి రూరల్**

మండలం లోని మూలసాల గ్రామంలో ఎమ్మెల్యే చింతకుంట విజయరామలకు ఫాలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. సిడిపి నిధులు 10 లక్షలతో పద్మశాలి కాలనీలో కమ్యూనిటీ హాల్ కోసం శంకుస్థాపన, 15 లక్షల డిఎం ఎఫ్ టి నిధుల తో నిర్మించిన మహిళా స్వశక్తి భవనం ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యేను పూలదండ వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరి కి ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలగందుల శంకరయ్య, ఎంపిటీసీ సరోజన రామిరెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు కడార్ల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మామిడి కొమురయ్య ,మాజీ ఎంపిటిసి సుధాకర్ రెడ్డి , మిడిదొడ్డి వెంకటేష్ రవి రామ్మోహన్ ,భరత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రత వారోత్సవాలపై విద్యార్థులకు అవగాహన

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కొల్వాయి అక్షర హై స్కూల్ లో మంగళవారం ఏఎస్ఐ గజేందర్ విద్యార్థులకు రోడ్డు భద్రత వారోత్సవాలపై అవగాహన కల్పించారు. 18 సంవత్సరాల లోపు పిల్లలు వాహనాలు నడపరాధని, వాహన చోదకులు తమ వెంట తప్పనిసరిగా కలిగి ఉండవలసిన పత్రాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పైడి మారుతి, ప్రధానోపాధ్యాయుడు నిరంజన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## ట్రస్మా జగిత్యాల పట్టణ శాఖ ఎన్నికలు ఏకగ్రీవం

**సూర్య జగిత్యాల**





జగిత్యాల పట్టణ తెలంగాణ ప్రభుత్వామోదిత పాఠశాలల యాజమాన్య సంఘం (ట్రస్మా) ఎన్నికలు పట్టణంలోని మానస హై స్కూల్ లో మంగళవారం నిర్వహించగా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా మదన్ మోహన్, ప్రధాన కార్యదర్శి రాజు గౌడ్, కోశాధికారి రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మోనా శ్రీలత, హరి రవీందర్,జాయింట్ సెక్రటరీ వనమాల గంగాధర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సింగం సుమితా ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా జిల్లా అధ్యక్షులు బొగ రవి ప్రసాద్, ముఖ్య సలహా దారు బి శ్రీధర్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కిషన్ రావు వ్యవహరించారు.

## ఆర్జీ-3 ఏపిఏ జిఎం లను కలిసిన అధికారుల సంఘం నాయకులు

**సూర్య సెంటినరీ కాలనీ**





ఆర్జీ-3 ఏ.పి.ఏ ఏరియా లో ఈనెల 28 ఆదివారం రోజున నిర్వహించిన అధికారుల సంఘం ఎన్నికల్లో గెలుపొందినటువంటి కమిటీ సభ్యులు ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు, ఏపిఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు ను మర్యాదపూర్వకంగా కలిశారు. అధికారులకు ఉన్న పలు సమస్యల ను పరిష్కరించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-3%఑%ఏ.పి.ఏ అధికారుల సంఘం అధ్యక్షులు సి.హెచ్. వెంకటరమణ, ఉపాధ్యక్షులు టి.నాగేశ్వర్ రావు, కే. శ్రీకాంత్, కార్యదర్శి జీ.శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి పి.రమేష్, కోశాధికారి జీ.శ్రావణ్, సంయుక్త కోశాధికారి పి.మహేందర్ పాల్గొన్నారు.



## ఎగ్లాస్ పూర్‌లో పౌర హక్కుల దినోత్సవంను బహిష్కరించిన గ్రామస్తులు

**సూర్య కోనరావుపేట**

పౌర హక్కుల దినోత్సవంకు అధికారుల గైర్హాజరుతో ప్రజలు బహిష్కరిరారు. కోనరావుపేట మండలంలోని ఎగ్లాస్పూర్ లో మంగళవారం నిర్వహించాల్సిన పౌర హక్కుల దినోత్సవం గ్రామస్తులు బహిష్కరించారు. గ్రామాల్లో కుల నిర్మూలన, అంటరానితనం లాంటి అసమానతలను నిర్మూలించేందుకు ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ప్రతి నెల గ్రామాల్లో పౌర హక్కుల దినోత్సవం నిర్వహిస్తుండగా, అన్ని శాఖల అధికారులు హాజరై గ్రామంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి. కానీ రెవెన్యు ఆర్ ఐ, హెడ్ కానిస్టేబుల్ స్థాయి అధికారులు కార్యక్రమంలో పాల్గొని తూతూ మంత్రంగా నిర్వహించడం ఆనవాయితీగా మారిందని ఈ కార్యక్రమం పై స్థానికులకు నమ్మకం సన్నగిల్లిందని వాపోయారు. పౌర హక్కుల దినోత్సవానికి రావాల్సిన తహశీల్దార్ రాకుండా రెవెన్యూ ఇన్ స్పెక్టర్ నిర్వహించడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులపై జరిగే అన్యాయాలపై ఏ అధికారికి మొర పెట్టుకోవాలని వాపోతున్నారు. ఇప్పటికైనా అన్ని శాఖల అధికారులు కార్యక్రమానికి హాజరైతేనే పౌర హక్కుల దినోత్సవం నిర్వహించాలని దళితులు డిమాండ్ చేస్తున్నారు.

## ఆర్అండ్ఆర్ ప్యాకేజ్ సమస్యలను పరిష్కరించాలి

**సూర్య సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సింగిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన యువకులు ఆర్అండ్ఆర్ ప్యాకేజ్ సమస్యలను పరిష్కరించాలని మంథని ఆర్డీఓ హనుమ నాయక్ కి వినతిపత్రం అందజేశారు. ఆర్అండ్ఆర్ ప్యాకేజ్ కి సంబంధించి 18 సంవత్సరాల నిండిన యువతీ, యువకులకు మరియు మిస్సింగ్ అయిన వాళ్ళ గురించి మరియు ఎక్స్‌గ్రేషియా మరియు ఓపెన్ కాస్ట్ లో యువకులకు ఉద్యోగ అవకాశము కోసం వినతి పత్రం అందజేశారు. ఆర్డీఓ హనుమ నాయక్ సానుకూలంగా స్పందించి తక్షణమే సింగరేణి జిఎంకి మరియు కలెక్టర్ కి సమస్యను లేఖ ద్వారా పంపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బత్తిని శివ, ఉదరి సంతోష్, రేణిగుంట్ల నరేష్, కొయ్యడు సాయికుమార్, తోడేటి సాయికుమార్, దండవేనసతీష్, ఆడిచర్ల ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు కంప్యూటర్ల వితరణ

**సూర్య కోనరావుపేట(01)**



కోనరావుపేట మండలంలోని వట్టిమల్ల ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థి నూనె నగేష్ ఒక లక్ష విలువైన 4 కంప్యూటర్లను, లక్ష రూపాయల వ్యయంతో హైమాస్ట్ లైట్ మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేశారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో లక్ష వ్యయంతో హైమాస్ట్ లైట్ ఏర్పాటు చేశారు.అలాగే ఇదే గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ విక్కుర్తి ముత్తయ్య,అనసూయ దంపతులు పాఠశాలకు గడియారం విరాళంగా అందజేశారు.గ్రామంలోని కూడళ్ల వద్ద 15 సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేశారు.దాతలను గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు తిరుపతిరావు, సర్పంచులు కొమ్ము స్వప్న దేవరాజ్, మాట్ల అశోక్, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

